జగ్గన్నశాస్త్రి, ముదిగంటి

ప్రాచీన భారత గ్రామపరిపాలన

కాకినాడ, 1926

Record no. 805

Jaggannaśāstri, Mudigaṇṭi.

Prācīna Bhārata grāmaparipālana

Kākināḍa, 1926

Record no. 805

జగ్గన్నశాస్త్రి, ముదిగంటి.

ప్రాచీన భారత గ్రామపరిపాలన / గ్రంథకర్త ముదిగంటి జగ్గన్నశాస్త్రి.- 1. కూర్పు.- కాకినాడ: కోటమర్తి చినరఘుపతిరావు, 1926.

v. <1 > ;14 cm.

Record no. 805

Jaggannaśāstri, Mudigaṇṭi.

Prācīna Bhārata grāmaparipālana / granthakarta Mudigaṇṭi Jaggannaśāstri.- 1. kūrpu.- Kākināḍa: Kōṭamarti Cinaraghupatirāvu, 1926.

v. <1> ;14 cm.

Record no. 805

ప్రాచీన భారత దేశ పరిశీలన

చరిత్ర

599
11957

805

'పల్లెటూరు' గ్రంథమండలి

మూడవ పుస్తకము

ప్రాచీనభారతగ్రామపరిపాలన I

వాణిజ్యపారిశ్రామికాభివృద్ధి

ప్రాచీనసహకారసంఘములు

గ్రంథకర్త

ముదిగంటి జగ్గన్నశాస్త్రి

కాకినాడ
కోటమర్తి చినరఘుపతిరావుగారిచే
కాకినాడముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె
1926

హెచ్చరిక.

ఏయుగములోఁజూచినను, ఏదేశములోఁజూచినను, ఏకాలములోఁజూచినను మానవుఁడు సాంఘికజీవిగా కాన్పించుచున్నాఁడు. కేవల మాంసాహారమును భుజించు వ్యాఘ్రాదిఘాతుకజంతువులు బొత్తిగా సంఘ మనునదియే లేక దేని కదే యొక గుహావాసము నేర్పరచుకొని తన పిల్లలనుకూడ తానే భక్షించునంతటి, ‘వంశోత్త్రు’, క్రూర మృగములు కొన్ని కలవు. అట్లుగాక సంఘములుగా అనగా గుంపులు గుంపులుగా తినుచు, తిరుగుచు, నిద్రించు పశు పక్ష్యాది జంతువు లెన్నియో కలవు. మానవు డీరెండు జాతులకును చెందఁడు. రెండవజాతివలె గుంపులు గుంపులుగా నుండుటే యతని స్వభావము. కాని యతఁడు దారేషణ, ధనేషణ, పుత్రేషణ మొదలగు కొన్ని విశే

మస్వాభావికములను కలిగియున్నాడు. ఈయీషణత్రయ ములచే మానవుడు ఇల్లు, వాకలి, ధనధాన్యములు, భాగ్య భోగ్యములు, పశ్వాదివాహనములు, హాది, పెరవాసిది, నీవు, నేను యను నహంకార మమకారములు మొదలగు సంబంధముల నేర్పరచుకొని యున్నాడు. వీటితో పెనలగుచు, పోరుచు, అనుభవించుచు, భోగించుచు, విచారించుచు, సంతోషించుచు, ఇహపరసాధనముల నేర్పరచుకొనుచు, తరుణోపాయములచే తరించ జూచు సంఘమే మానవసంఘము. పశుజాతిలో నిట్టిది లేదు. ఎక్కడజూచినను మానవు డిట్లే మనకు కాన్పించును. ఇదియే మానవుడు సాంఘికజీవియనుదాని కర్థము. మానవసంఘజీవితమునకును యితర పశుపక్ష్యాదుల సంఘజీవితమునకును యెంతో వ్యత్యాసమున్నట్లు పై యంశములనుబట్టి మనముగ్రహించగలము.

మానవుడు పూర్వ మొకప్పుడు 'ఇళ్ళు, వాకిళ్ళు' లేక.

యొకస్థావరము లేక యెచ్చ టెచ్చట సదుపాయములుండునో నచ్చటచ్చటకు పోవుచుండు 'సంచారజాతి' (nomadic tribes) యను నొకవాదము కలదు. దీని సత్యాసత్యములతో మన కిచ్చ టంతగా యవసరము లేదు. మానవుడు స్థిరావాసము నేర్పరచుకొనిన తరువాతగాని మానవకళ్యాణము, మానవాభివృద్ధి యుండజాల వనుట నిర్వివాదాంశము. మన భారత విజ్ఞానము, నాగరికత, శాస్త్రములు, కళలు మొదలగు సమస్త యభివృద్ధియు మనపూర్వుల స్థిరావాసమును చెప్పకయే చెప్పుచున్నవి. 2000 మైళ్ళ పొడుగును 2500 మైళ్ల విస్తృతిని గలిగిన మన భారతదేశము సింధు, గంగ, యమున, బ్రహ్మపుత్ర, కృష్ణవేణి, గోదావరి, తుంగభద్ర మొదలగు నదీనదపుణ్యస్రోతస్సులచేతను, హిమాచల, వింధ్యాచల, అరుణాచల, యస్తమాచల పర్వతసానువులచేతను నలంకృతమై భారతీయులకు లక్షలకొలది వాసస్థానములను

కలుగజేసెను. నభోంతరాళమున ప్రకాశించు నక్షత్రమండలివలె, కాసారములలోని యిందీవరములవలె, పాలవెల్లిలోని మణిచయమువలె నిట్టి స్థావరములే భారతాంబకాధారములై, యాయువుపట్టులై, నిధినిక్షేపములై, సరస్వతీ నిలయములై, నిత్యకళ్యాణములై, పాడిపంటల పాథోరాసులై విరాజిల్లెను.

ఇవియే ప్రాచీనభారతగ్రామములు. భారతవిజ్ఞానము, భారతాభ్యుదయము, భారతపరిశ్రమలు, భారతకళలు, శాస్త్రములు, పరాపరవిద్యలు, ధనధాన్యాది సస్యసంపత్తు, వేదాంతాదిమతసారము, రాచకీయములు- ఇదియది యననేల సర్వభారత భారతమునకు (Indian India) పుట్టినిండ్లు, పెట్టినికోటలు, నిరంతరాలవాలములు- యీ భారతగ్రామములే. గ్రామజీవితమే భారతజీవితము. ఋగ్యజుస్సామాదిగా నాలయము లీగ్రామములు. బ్రాహ్మణములు, ఉపనిషత్తులు మొదలగు మంత్రో

స్థానము లగ్రామములు. నారదోద్ధవ కశ్యప కణ్వాదుల కాలయము లీమునిపల్లెలు. వ్యాస, వాల్మీక, భారత, భాగవత, రామాయణాది పురాణోపపురాణములు పుట్టిన దీగ్రామములందే. కాళిదాస, వరాహమిహిర, బాణ, భవభూతు లుదయించిన దీ గ్రామములందే. ఉజ్జయిని, తక్షశిల, నలంద, అమరావతి మొదలయిన వన్నియు గ్రామములు. తుకారాము, తులసీదాసు, తిక్కన, పోతన, నన్నపార్యాదులందరును గ్రామవాసులు. సంఘజీవితమంతయు గ్రామములో తాండవమాడుచుండెడిది.

ప్రాచీనభారతగ్రామ మార్థికసంపత్తునకు పునాది. రాచకీయపరిజ్ఞానమునకు పుట్టినిల్లు. చేతిపరిశ్రమలకు కన్నతల్లి. శాస్త్రకళావేదాంతాది విజ్ఞాన భారతభాగ్యమునకు పాలవెల్లి. అన్యోన్యప్రపత్తి కాటపట్టు. విద్యలకు విద్యారణ్యము. నక్కకును దేవలోకమునకును, అధోలోకమునకును ఊర్ధ్వలోకమునకును, ఉత్తరధ్రువమునకును

దక్షిణధృవమునకును యెంతసామరస్యమున్నదో యంత సామరస్యమే యిప్పటి భారతగ్రామమునకును ప్రాచీన భారతగ్రామమునకును గలదు. ఒక్కయార్థిక సంపదభివృద్ధివిషయమై కొంతవరకు తప్ప తక్కిన యన్నిటికి ప్రస్తుతగ్రామములు శ్మశానవాటికలు; సమాధిస్థలములు; మరణరంగములు.

ద్వంద్వములు, బంధనములు మానవసంఘమునకు సహజములని పైనచెప్పబడెను. వాటిని గ్రహించి, వాటితో పోరి, యుత్తీర్ణులగుట కీప్రపంచము యుద్ధభూమి. ప్రాచీనభారతగ్రామము లీసమస్యలను చక్కగా యెదుర్కొని భారతకళ్యాణమును సమకూర్చెను.

పైనచెప్పబడిన మూడుజాతులలో మన మేజాతికి చెందుదుము ? ఈప్రశ్నకు మన మెప్పటికైనను యుత్తర వాదులముకాక తప్పునా? మనలో మూడురకముల మనుష్యు లున్నారు. 'గంగాయమునాయోర్మధ్యే మునిభ్యశ్చ

నమః, ఋషిభ్యశ్చనమః' యనిసంకల్పములు చెప్పుచు యాఋషు లెట్టివారో, వారిజీవితములకును తమజీవితములకును పోలి కేమైనకలదో యనిగాని వారిని నిత్యము సంకల్పించుట వారియాదర్శములను జీర్ణింపజేసుకొని వారి ననుగమించుటకే యను వాత్మావలోకనము గాని లేక 'మా నామోచ్చారణమాత్రము చేతనే మమ్ము తృప్తులను చేయుచున్నామనిగాని, తాము తరించుచున్నామని గాని భావించుచు, తమ నిత్యజీవితమును మా యాదర్శములతో సంబంధములేక తమయిష్టమువచ్చినట్లు గడుపుచు, జీవితపరమార్థము విషయమై యొక్కనిముసమైనను యోచించి అట్లుయాచరించజాలని 'కుంకమ్మలను' మేమెట్లు మా సంతతివారని చెప్పుకొని గర్వపడగలము' యను నాఋషుల నాదములు చెవులార వినజాలనివారు కొందరు; ప్రాచీన భారతదేశ యైశ్వర్యమును, నాగరికతను, శాస్త్రములను గురించి పదేపదే చెప్పుకొని యువ్విళ్ళూరుచు, తహసీ

ద్దారుగారి కుమారుల మనిచెప్పుకొని విరప్రీగు 'మొద్దబ్బాయిల'వలె కాసంతైనను కార్యసిద్ధికొరకు యత్నించజాలనివారు కొందరు; ఇట్టివారే ప్రస్తుత గ్రామముల నిప్పు డలంకరించుచున్నారు. ఇదేదియు లేక కేవలపశుజీవనముతో తృప్తిపొందువారును కొందరున్నారు. ఇట్టిదుస్థితి నశించి యాత్మావలోకనము ప్రజలలో నుదయించి త్వరలో సంఘశ్రేయముకొరకును, గ్రామపురోవృద్ధికొరకును, పూర్వపుటౌన్నత్యమును సంపాదించుటకును పాటుపడవలసిన సమయ మాసన్నమైనది. మనలను మనమే యుద్ధరించుకొనవలెను. 'కో కో' యనుటకు మొదలిడిన కోయిలపిల్లలను కాకులు జేరి పొడిచివేయునేగాని యాదరించి సంరక్షించనేరవు. సంరక్షించజాలవు. భారతజాతి లేచినది. లేచుచున్నది. దానిని మనమే కాపాడుకొనవలెను.

ముదిగంటి జగ్గన్నశాస్త్రి.

పీఠిక.

ప్రాచీనభారతగ్రామము లెట్లు తమపరిపాలనను తామే స్వాయముగా చేసికొని, సంఘజీవితమును దిగ్విజయముగా నడుపుకొని, యైశ్వర్యకాములై యిహపర సౌఖ్యముల నందెనో, బెంగాలుదేశములోని సుప్రసిద్ధ చరిత్రకారులైన రాధాకుముదముఖర్జీగారు యింగ్లీషు భాషలో తమ 'ప్రాచీనభారతదేశములోని స్థానికపరిపాలన' యనుగ్రంథమున వ్రాసియున్నారు. ఈపుస్తకము దాని యనువాదము; మొదటిభాగము. ఇందులో (1) శిల్ప (చేతిపనుల) విద్యావిధానము (2) కులసంఘములు (Caste guilds) (3) శిల్పసంఘములు (Craft guilds) (4) వర్తకపరిశ్రామికసంఘములు, బ్యాంకులు మొదలగు వివిధసహకారసంఘముల యభివృద్ధినిగూర్చి చర్చింప

బడెను. నారదాదిస్మృతులు, బౌద్ధగ్రంథములు (జాతకములు) నెం—గుర్తులుగల ఉత్తర, దక్షిణహిందూదేశపు శాసనములు, నాణెములు మొదలగునవి ప్రమాణములుగా తీసికొనబడినవి.

ప్రాచీన భారత గ్రామ పరిపాలన.

సంస్థాపన.

శిల్పవిద్యావిధానము.

ప్రాచీన గ్రామపరిపాలనలో కులసంఘములు, 'శ్రేణులు' మొదలగు సహకారసంస్థలు (Co-operative bodies) చాల ప్రాముఖ్యతను వహించెను. వాటిసంస్థాపనను, వాటివిధులను, వాటిచట్టములను, వాటికున్న విశాలావకాశములను పరికించుచో వాటిసౌష్టవము మనకు బోధపడగలదు. ఆసంస్థాపనల పటుత్వము అవిచేసికొనిన విద్యార్థి శిక్షాచట్టము (laws of apprenticeship) లనుబట్టి మన కవగాహన కాగలదు. 'విద్యార్థి తనబంధుగుల సమ్మతిని తీసికొని, తనశిక్షాకాలమును నిశ్చయించుకొని, తనకులవృత్తికి చెందిన శిల్పము నభ్యసించుట కొకగురువుతో నివసించు చుండవలెను.

గురువుగా రతనికి తనయింటనే భోజనము పెట్టుచు విద్యను నేర్పవలెను; తనకుమారునివలె లాలించవలెను; ఆతనికి విరుద్ధమైన వృత్తిలో జోక్యమును కలిగించరాదు. గురువు క్రమమైన శిక్షనొసంగుచు, యోగ్యమైనశీలమును కలిగియుండ శిష్యు డాతనిని విడిచిపోయెనేని యతనికి కఠినదండనను విధించవలెను; ఆతనిని బలవంతముగా, గురువు వద్దనేయుండునట్లు, నిర్బంధించవచ్చును. శిక్షయంతయు పూర్తియైనను విధింపబడిన కాలమంతమగువరకును గురువుయొద్దనే యుండవలెను. ఆతని పని వలన వచ్చులాభమంతయు గురువుగారికే చెందవలెను. నకాలములో శాస్త్రాభ్యాసమును పూర్తిచేసిన శిష్యుడు తనశక్తికొలది గురుదక్షిణ నొసగి గుర్వాజ్ఞ గైకొని గృహమునకు పోవచ్చును. లేదా విద్యార్థియొక్క కౌశలము ననుసరించి గురువు జీతము నేర్పరచవచ్చును. కాని యతి డన్యగృహమందు వసించజనద' నినారద స్మృతిలో

కలదు. ఈక్రిందిసూత్రములు మనకింకను యనేక ముఖ్య విషయములను వ్యక్తపరచుచున్నవి; గురుశిష్యు లిద్దరను బంధించున ట్లొక ఖరారునామాను వ్రాసికొనెడివారు; అందులో కాలనిర్ణయముకూడ యుండును. గురువుగా రిట్లు వ్రాయవలెనని 'వీరమిత్రోదయము' లో గలదు. 'ఈ విద్యార్థి నాతో యింతకాలముండవలెను'. తరువాత గురుశిష్యు లిద్దరికిని సమానముగా యుక్తమైన విధులు విధింపబడును. 'గురువు శిష్యుని తనకుమారునివలె పెంచుకొనవలెను. అట్లే పాలించి భోజనమును పెట్టవలెను. 'మర్మమును' విడిచి సంపూర్ణహృదయముతో బోధించవలెను. శిష్యుని విద్యకు సంబంధించిన పనులనే చేయించవలెను. కాని యతనికితరపనులను కల్పించి యతనికౌశలమును పరిశ్రమను కొల్లగొనరాదు. ఇట్టిపను లన్నిటిలోను యతనిని తనస్వంతకుమారునివలె దయాదాక్షిణ్యములతో చూడవలెనేగాని కూలివానివలె మెన్నటికిని

నియోగించరాదు. శిష్యునికి కూడ నిట్టి విధులే కలవు. గురువుయొక్క యసమాన దక్షతచే నియమితకాలము లోపలనే శిష్యుడు పూర్తిగా విద్యనభ్యసింపగలిగిన యెడల తక్కిన కాలమును కూడ హృదయపూర్వకముగ గురువు యొద్దనే గడపవలెను. గురువుయొక్క బుద్ధికుశలతచే నతి శీఘ్రముగా విద్య నభ్యసింపగలిగెను కనుక మిగతకాలములో తన పరిశ్రమవలన వచ్చు ఫలితము నాయనకే గురుదక్షిణగా నొసంగవలెను. యాజ్ఞవల్క్యుడు కూడ నిట్లే చెప్పుచున్నాడు. ఉచితముగా భోజనము నిడి చదువుచెప్పుటచే నిది ధర్మమేయని యాజ్ఞవల్క్యుని యభిప్రాయము. గురువుచేసిన యపరాధమునకు గాని, యవ్యక్తశీలమునకు గాని కాక, స్వచ్ఛంద వృత్తిచే విద్యార్థి పారిపోయిన యెడల యతనిని బలవంతముగా రప్పించి శిక్షించ వచ్చును; బంధించ వచ్చును. ఇది యిప్పటి పరిశ్రామిక చట్టములచే నిర్లక్ష్యము చేయబడిన శిల్పవిద్యల పవిత్రతను

రక్షించుటకు హిందూసాంప్రదాయములచే నేర్పరచబడిన యేర్పాటు. శిష్యునిసేవ గురువున కవసరమగు నెడల యతనికి తగు జీతమునిచ్చి పనిచేయించు కొనుటకు గురువునకు ప్రథమ హక్కు గలదు'.

గురువు యెడల శిష్యుడు వినయ విధేయతలతో నుండవలెను. 'శాస్త్రము నది వంటిది. అది యెప్పుడును పల్లమునకే పారును; జ్ఞానము విస్తృతిని, గభీరతను పొందినకొలదిదాని యుత్పత్తిస్థానమునను విధేయురాలయియే యుండవలెను' ఈవిధి మన దేశములోని గురుశిష్యుల పవిత్రమైన యాధ్యాత్మిక సంబంధమును తెలియజేయు చిహ్నము. ఈపవిత్రసంబంధము మన విద్యావిధానము యొక్కయు, దానివాతావరణము యొక్కయు యమోఘ ఫలితము. ఈపవిత్రసంబంధమే యీపద్ధతియొక్క విద్యావిషయిక పాటవమే, మనప్రాచీన, మధ్యయుగపు చేతిపనుల యసమాన దిగ్విజయమునకు కారణము. ప్లినీ

మొదలు టవర్నియరు వరకును వేయి సంవత్సరములప్ర తిహతముగా ప్రాచ్య, పాశ్చాత్య పణ్యభూములలో ఖ్యాతిగాంచి, యెగుమతులలోను, పరిశ్రమలలోను ప్రాపంచిక జాతులన్నిటిని మించునట్లు చేసిన దీవిద్యయే దీని చమత్కారమేమన విద్యార్థి తనగురువు యొక్క కర్మక్షేత్రములో, యతని చేతిక్రింద మొదటి నుండియు పనిచేయుటను ప్రారంభించును. గురుశిష్యులకు తండ్రికొడుకుల వంటి యనురాగము, పరిచర్య, ప్రేమ మొదలగు పవిత్ర సంబంధము లేర్పడును. అట్టి సంబంధమున్నపుడే శిష్యుడు గురువువద్ద యతని చాకచక్యమును, వృత్తి రహస్యములను, యాంతరంగిక పద్ధతులను యప్రయత్నముగనే యలవర్చుకొని, వశపరచుకొనును.

ఆపరిచయము, ఆపరస్పర బాంధవ్యము, మన యిప్పటి పాఠశాలలలోని, వారమున కేకొద్ది గంటలు మాత్రమే విద్యార్థులతో సంబంధము గలిగియుండి, తమ

ప్రధానజీవితములో తామువినియోగించు కౌశల, ప్రజ్ఞావిశేషములతో నెట్టిసంపర్కమును లేనట్టి గురుశిష్యసంబంధమున కెంతమాత్రము యవకాశములేని విద్యాప్రాప్తి నొసంగ గలిగెను. పైగా, మొదటినుండియు విద్యార్థి గురువు సేవచేయుచు, ప్రతి నిముసమును కర్మక్షేత్రములోనుండి, విషయములను గ్రహించి, కష్టములను, ఉపాయములను సాధించునట్లు చేయు సంస్థలు మన విద్యాసంస్థలు. ఇక్కడ శాస్త్రము మాత్రమే గాక దుర్లభమైన యనేక సంగతులు గ్రహింపబడుచుండును. పనిముట్టులు, పరిశ్రమ మాత్రమే కాక జీవితముకూడ స్ఫురించును. ఇది గురువుగారి గృహమే యగుటచే రసవిహీనమైన 'మన్నపోతుపని' కాక, జీవితము, అందుకొని కష్టములు, మానవసంబంధ బాంధవ్యములు, మతము, విజ్ఞానము మొదలగునవి విద్యార్థి కనేకవిధముల పోషణనిచ్చి, యతని హస్తలాఘవమునకుతోడు, హృదయమునకు కూడ శిక్ష నొసం

గును. శాస్త్రి మెంత యవసరమో శిల్పమున కిదియు నంత మఖ్యావసరమే.

కులసంఘములు, శిల్పసంఘములు.

ఈవిద్యల నభ్యసించుటలో కులవిచారణ యడ్డు తగుల లేదని నారదస్మృతిలో కలదు. పిల్లవాని యొక్క బందుగులు, తల్లిదండ్రులు యొప్పుకొనిన యతనికి దేని యందభిరుచి గలదో యావిద్య నభ్యసించ వచ్చును; కులముల మధ్య నన్న యాటంకము లేవియు వృత్తులలో లేవని తేటపడుచున్నది. ఒక్క నారదసూత్రమే గాక ముఖ్యమైన యనేక న్యాయగ్రంథములు కూడ ద్విజులందరకు కష్టకాలము లందును, యుపయోగించ నప్పుడును, తక్కవకులవృత్తుల నవలంబించి న్యాయార్జనచే జీవించవచ్చునను యనుజ్ఞ సర్వేసర్వత్రి యొసగబడెను. పాలీభాషలో దీనికనేక దృష్టాంతములు కలవు సాధారణముగా వర్తకము, పరిశ్రమలు మొదలైనవి వంశపారంపర్యగా సంక్రమించు

బుద్ధివైశద్యమును బట్టి కులానుగతముగ యేర్పాటు చేయబడినను, యితర వృత్తుల నవలంబించుట కెంతయో యాస్పదము కల్పింపబడెను. కులము, అనేకయితరవిధులను కూడ శాసించును. బ్రాహ్మణులు వేదాధ్యయనమును, బ్రహ్మ, క్షత్రియులు పరిపాలనను చేయవలెను. పరిపాలనలో వైశ్యులకు (రాజుగారి కోశాధిపతి, వర్తకసంఘముల న్యాయమూర్తి మొదలగు) భాగమున్నది కాని ఈభేదము లేవియు, ఆర్థికమండలమున లేక యన్నిజాతులును చేదోడు వాదోడుగా కలిసి పనిచేయుచుండెను. వృత్తులను నిర్ణయించుకొనుటకు సంపూర్ణస్వాతంత్ర్య ముండెను. 'వినయ' యను పుస్తకములో తల్లిదండ్రులు తమకుమారు డెట్టివిద్య నభ్యసించవలెను—లేఖ, గణన, రూప, విద్యలలో యేది మంచిది యను సమస్యను తండ్రియొక్క వృత్తితో సంబంధ మేమియు లేకుండ నిశ్చయించుచున్నట్లు కాన్పించును. 'కల్లవగ్గ' యను పుస్తకములో భిక్షువులు మగ్గము, ఆసు,

మొదలగు నేతపరికరముల నుపయోగించినట్లు కాన్పిం
చును. బ్రాహ్మణులకును, రాకుమారులకును, వణిక్పుత్రు
లకును, యితరకులముల వారికిని వారి వారికి తగినట్లు పరి
చయ మున్నట్లును, కొన్నిచోట్ల నివి అంతర్వివాహముల
కును, ఒకేగురువువద్ద వీరందరును శిక్ష నభ్యసించుటకును
కారణ మైనట్లును జాతక గ్రంథములు రుజువుచేయుచున్నవి.
ఆకాలములో ప్రేమకు స్వేచ్ఛకలదు. 'ప్రియు డెవరిని
వరించినను, (ఛండాల స్త్రీనైనను) అందరును యొక్కటే;
ప్రేమలో యసమానత్వము లేదు. శివిదేశపు రాజుతల్లి
జాంబవతి; ఛండాలిని. ఆమె కన్హాయనజాతి రాజైన వసు
దేవుని పట్టపురాణి. బ్రాహ్మణులు వైద్యము, గోపాలన,
వర్తకము, వ్యాధజీవితము, పాముల నాడించుట, విలు
విద్య, విలువిద్య నేర్చిన యొకసాలెవానివద్ద సేవ, నిషాద
వృత్తి, బండ్లుచేయుట మొదలగునవి చేసినట్లు కన్పించు
చున్నది. లేళ్ళను వేటాడు వాడొకడు దిట్టయై, యొక వణి

క్పుత్రునికి ప్రాణతుల్యు డగును. ఒక రాకుమారుడు వర్తకు
డగును. ఒక రాజు రాజ్యమును త్యజించి యొక భాగ్యవం
తుడైన వర్తకుని కుటుంబముతో తన స్వహస్తములతో
పనిచేయుచు జీవించుటకు తన పరిహద్దులకు పోవును. కుశు
డను రాజకుమారుడు ప్రభావతియను కన్యకయందు గల
మోహముచే తన మామగారియింట రహస్యముగా
కుమ్మరి, మేదరి, పుష్పాలను గుచ్చుట, వంటచేయుట
మొదలగు పనులను చేసెను. ఈ సంగతి యంతయు వెల్లడి
యైనతరువాత యతని సాంఘికపతనమును గురించి పల్లెత్తు
మాటయైనను రాలేదు. అని 'జాతక' గ్రంథములో యున్న
ది. చేతిపనులను నేర్చుకొనిన రాజులెందరో కలరు. ఆరోజు
లలో రాజకుమారుడు చేతిపనులను నేర్చుకొను టెంత
మాత్రము నీచముగాదు 'వార్తారంభాంశ్చ లోకతః' యని
మను చెప్పుచున్నాడు. రాజు ప్రజలనుండి వారి విద్యల
నభ్యసింపవలెను. ఒక రాకుమారుడు బంగారు విగ్రహము

నొకదానిని తయారుచేసి యట్టి యాకారముగల కన్యనే వివాహము చేసికొందునని ప్రతినపూనెను. రాజకొలువులోని స్వర్ణకారశ్రేష్టుడు కూడ యట్టివిగ్రహమును చేయలేకపోయెనని 'కుశజాతకము' లోనున్నది ఒకరాజు శిల్ప, చిత్రలేఖనములలో ప్రౌఢుడై, ముద్దులొలుకు బుద్ధవిగ్రహమును, సింహాసనమును, ఛత్రమును, రాజగృహమును, దంతముతో చేసి వన్నెచిన్నెలను కూర్పించెనని మహావంశములోనున్నది. ఆతడే తనప్రజలకు శిల్పమును బోధించెను. ఒకరాజు తనకుమార్తె స్వయంవరములో, రాకుమారులకు శిల్పమును పరీక్షగా నొసగినట్లును వారు తమచాకచక్యములను చూపినట్లును హర్షచరితములో కలదు.

ఆరోజులలో కులభేదముల యాటంకము లేక ప్రజాతివాడైనను యెట్టి శిల్పమునైనను యనర్గళముగా నభ్యసించుట కవకాశములు పూర్తిగా యున్నట్లు పై సంగతుల వలన విశదమగుచున్నది. సాంఘిక విభేదములకును. ఆర్థిక

వృత్తులకును యెట్టి సంఘర్షణయులేదు. కాని పుట్టుకను బట్టి వారిలో కొంత గర్వముండెడిది ముఖ్యముగా చేతి పనులనుచేయు కులములలోని బిడ్డలు తండ్రులనే యనుసరించెడివారు. అందుచే వ్యక్తులును, కుటుంబములును, తమ పారంపర్యవృత్తులను బట్టి తరుచు పిలువబడుచుండురు. కులీనులు, బ్రాహ్మణులు, సామాన్యులు యను భేదము వారినిత్యజీవితములో యెంతమాత్రమును లేకపోవుటయే కాక, సామాన్యుల పుత్రులు రాకుమారులతోను బ్రాహ్మణపుత్రులతోను, యొకేచోట నాటపాటలను సలుపుచుండెడివారు. కాయకష్టముయొక్క యౌచిత్యమిట్లు గుర్తింపబడుటచే సాంఘిక సమానత్వ మేర్పడి, సౌభ్రాతృత్వము వృద్ధియై, కులగర్వముల నణచివేసెను.

ఐనను యీవృత్తులలో కొన్ని సంఘముచే హీనముగా చూడబడెను. కొందరు హీనజాతులుగాను, కొన్ని హీనశిల్పములుగాను పరిగణింపబడెను. నిషాదులు అనగా

బోయలు లేక ఛండాలురు- వీరు ద్విపాదు లందరిలోను
నికృష్టులు; అంటరానివారు. వేటచే జీవించుచు, వారు
దూరముగా నివసించువారు. అప్పుడప్పుడు వీధులు తుడు
చుటకును, రాత్రులందు పట్టణములలో గస్తీలు కాచు
టకును వీరినుపయోగించెడివారు. అనిజాతక గ్రంథములు
చెప్పుచున్నవి. మేదరులు, రథకారులు, కుంభకారులు,
సాలీలు, చర్మకారులు, క్షురకులు—ఈశిల్పము లన్నియు
హీనశిల్పము లని 'సూత్రవిభంగ'లో నున్నది. ఇవన్నియు
హీనవృత్తులుగా సంఘముచే భావింపబడుటకు కారణ
మొకప్పుడు (కసాయివృత్తివంటిది) వాటి స్వభావమును
బట్టియైనను, ముఖ్యముగా దేశములోని యనార్యజాతు
లీవృత్తులనువంశపారంపర్యగా నవలంబించుటయే. ఇతరుల
ధనముతో వారి స్వలాభముకొరకే 'కూలి' చేయు
వానిని కూడ నీచముగానే చూచువారు. ఇతడు బానిస
కంటెను యధముడు. బౌద్ధగ్రంథములలో యిట్టి వానిని

కేవలము కట్టెలు కొట్టువానితోను, పువ్వులేరువానితో
ను జేర్చిరి. వీనికంటె బానిసకే యెక్కువ గౌరవము
కలదు. బానిసను కొట్టుట మన కొక్క చోటనే కాన్పించు
ను. కూలికి పంపిన బానిసపిల్ల కూలి తేకుండ యింటికి
వచ్చినందుకు కొట్టబడి నట్లు మన కొక 'జాతకము' లో
కాన్పించుచున్నది. స్వేచ్ఛగా తన పొలముమీదనే వ్యవ
సాయము చేసికొను రైతు యొక ధనవంతుని వద్ద 'కూ
లికి' కుదిరి తనగాదులన్నియు శుష్కించుచుండ, వాని క్షే
త్రములమీద చెమటచుక్కలను కార్చు దుస్థితి సంభవిం
చుట సాంఘిక దౌర్భాగ్య చిహ్నముగా భావింపబడెడిది.

ఇంకను అనేక హీనవృత్తులు చెప్పబడెను. మల్లు
లు, నటకులు గారడీవాండ్రు, తాంత్రికులు, జూదరులు,
సూర్య, చంద్రమతావలంబకులు, ధనదేవతారాధకులు
మొదలగు మత శిల్పరహస్యములను తమ వర్ణములోనే
దాచుకొనువారు గర్హింపబడిరి. ఛండాలురను, పంది

మాంసమును విక్రయించువారలను, కసాయివాళ్ళను, లేళ్ళను వేటాడువారిని, లుబ్ధకులు, నటకులు మొదలగు వారిని బ్రాహ్మణులు, బోధిసత్త్వులు విసర్జించవలెనని సద్ధర్మపుండరీకములో చెప్పబడెను భిక్షులు నాట్య, గాన, సంగీత, నాటక రంగములను విసర్జించవలెనని 'కులశీల' లో నున్నది. బ్రాహ్మణములు మొదలగు శ్రోత్రియగ్రంథములను, కఠిన యాదర్శములను యనుసరించి వ్రాసిన స్మృతులలో యింకను యనేకమైన హీనవృత్తులుకలవు.

ఈ విషయమై పాలీగ్రంథములును మన యితర న్యాయగ్రంథములును ఏకాభిప్రాయమునే తెలుపుచున్నవి. ప్రాచీన హిందూధర్మముల ప్రకారము కొన్ని జాతులు, కులములు, వృత్తులు, ప్రజలు, వాటి వాటి భౌతిక, నైతిక, మతవిషయిక లోపములచే సంఘముచే నామోదింపబడలేదు.

బ్రాహ్మణ జీవితము, దాని బాహ్యాభ్యంతర పవిత్రతకు చెందిన యాదర్శములు, దాని శ్రోత్రియత్వము కఠినమై తిరుగులేనివై యుండెను. అట్టిసందర్భములో తీరని శారీరకలోపములు, అంటువ్యాధులు ముఖ్యముగా శ్రాద్ధాదిక మతధర్మములలో సంఘమునుండి యట్టివారిని బహిష్కరించుటకు కారణమగుటలో యాశ్చర్యము లేదు; అట్లే నైతికపతనమును, తన కులోచిత మతధర్మములను, శిక్షను తిరస్కరించుటయు భావింపబడెను. బ్రాహ్మణజీవితమునకును, బ్రాహ్మణాదర్శములకునుమాత్రమే సంబంధించిన వీటిని విడిచి, యాలోచించితిమేని హిందూన్యాయగ్రంథములలో యేవర్ణములు, వృత్తులు, చేతిపనులు, శిల్పములు దూషింపబడెనో యవియే బౌద్ధగ్రంథములలోను సంఘముచే గర్హింపబడెను. భిక్షులును బ్రాహ్మణులును కూడ తమ పవిత్రతను, సన్న్యాసమును కాపాడుకొనుటకిట్టి సాంఘిక విధుల నేర్పరచు

కొన్నట్లు కాన్పించును. బౌద్ధగ్రంథములచే నికృష్టముగా చూడబడిన పైన వివరించిన గానము, నర్తనము, సంగీతము, నాటకరంగములు మొదలగున వన్నియు శ్రోత్రియ హిందూగ్రంథములలో కూడ నిరసింపబడెను.

'కుశీలవు'లను గాయకులని, నటులని, గారడీవాండ్రని, నర్తకులని మను శ్రాద్ధాదికములలో పనికిరాదని గర్హించుచున్నాడు. గాయకులు, నటులు పెట్టు భోజనమును తినరాదు. జల్ల, మల్ల, నటులు యతి నికృష్టజాతియని మను శాసించెను. వశిష్టుడు కూడ నటులనే గర్హించెను. బౌద్ధాయనుడు వీరికి దోడు గాన, నర్తన, నట విద్యలను నేర్పువారిని యుపపాతకులని నిరసించెను. బోయలు గారడీవాండ్రు నర్తకులు సాక్ష్యములకు పనికిరారని నారదస్మృతి నిరసించెను. బృహస్పతి యిట్టి 'నీచశిల్పులను' దొంగలవలె గర్హించెను. విష్ణు నర్తనమును యపరాధమనెను. బహిరంగనర్తకులు, రంగముమీద యాడువారు

భోజనము నిడుట కనర్హులని యతని యభిప్రాయము. 'కూలీ' లేవిధముగ బౌద్ధగ్రంథములలో నిరసింపబడిరో యట్లే హిందూధర్మములును వారిని నిరసించెను. మను గ్రామముయొక్క, రాజుయొక్క వేతనసేవకులను, దేవాలయపూజారులను, రాజగృహపూజారులను గర్హించెను. అట్లే జ్యోతిష్కులు, వాతావరణజోస్యమును చెప్పువారు, దుశ్శకునములను చెప్పువారు, శాంతికర్మలను చేయించువారును గర్హింపబడిరి. ఇంతేకాక పశువులకు (గుఱ్ఱము, ఏనుగు. లొట్టిపిట్ట మొదలగు) శిక్షనొసగువాడు, కుక్కలను శిక్షించువాడు, పాములవాళ్లు, చర్మకారులు, విల్లు, బాణములుచేయువారు, ఆయుధవర్తకులు, స్వర్ణకారులు, కమ్మరులు, వడ్రంగులు, సాలీలు, తేలీలు, రంగులువేయువారు, కర్షకులు, పరిశ్రమలు, చేతిపనులుచేయువారు, గనులలోను ఫ్యాక్టరీలలోను పనిచేయువారు, పెద్దపెద్ద యంత్రములను, పరికరములనుచేయువారు, చాకలి, కప

టువైద్యులు, దర్జీలు, దుకాణదారులు, ఉద్యోగస్తులు, రాయబారములనడుపువారు, మేదరులు, బెత్తములతో పని చేయువారు— వీరందరును సాంఘికమచ్చను కలిగియుండిరి. గౌతమస్మృతి—పోలీసువానిని, వసిష్ట— రాజగదాధరుని, నారద—ఒకవర్తకసంఘముయొక్కగాని, ఒకతెగయొక్కగాని శత్రువును కోర్టులో సాక్ష్యమున కనర్హులని నిషేధించెను.

కాని ఈనిషేధము లన్నియు హిందూసంఘములోని యగ్రజాతియొక్క ప్రత్యేకమతవిధులు, సాంఘికస్థితి, హక్కులు, ధర్మములు- వీటి ననుసరించి వారిని నడపుట కేర్పడినవేగాని యితరవర్ణసంబంధ మెంతయు దీనికి లేదు. దీని కార్థికప్రాముఖ్య తెంతమాత్రమును లేదు.

బ్రాహ్మణులకు సంబంధించిన రెండు ప్రధానాంశములను బట్టియే యివన్నియు గర్హింపబడెను. (1) శ్రాద్ధకర్మలకును, తద్దినభోజనములకును; (2) బహుమతులను, పారితోషికములను గ్రహించుట, ఆహారమును స్వీకరిం

చుట— ఈరెండువ్యవహారములలోను పైనచెప్పబడిన జాతులలో చాలవరకు నిషేధింపబడినవి; ఇది యొకప్రత్యేకజాతికి చెందిన మతావశ్యకత ననుసరించియే చేసిన సిద్ధాంతముగాని, సంఘముయొక్క యార్థికధర్మములను నిర్వర్తించుట కేర్పరచిన విధాయిక ప్రమాణ మెంతమాత్రమును గాదు. బ్రాహ్మణులకు చెందినంతవరకు మాత్ర మీసూత్రము ప్రమాణమే వారికి యోగ్యమైన యార్థికప్రవర్తననుకూడ నిది నిరూపించుచున్నది. చాలవర కీనిషేధము లన్నియుమతసంబంధములును, ఒక్కజాతికే చెందినవైనను యిందులో కొన్నిబొత్తిగా సంఘ మంతటిచేతను ప్రమాణవిధిగా నిరసింపబడెను. కోర్టులలో సాక్ష్యము నిచ్చుట కనర్హులని నిషేధింపబడిన జాతు లిట్టివియే యని నాయభిప్రాయము. ఇది చాలతక్కువయైన నిషేధమే. ఈ యనర్హత కొద్దిజాతులకుమాత్రమే చెందుచున్నది. నారదస్మృతి— తేలీలు, బోయలు, నర్తకులు, పాములవాండ్రు,

జ్యోతిష్కులు, వాతావరణజోస్యమును చెప్పువారు, గారడీవాండ్రు, కసాయివాండ్రు, చర్మకారులు, కులసంఘముల శత్రువులు, కుటిలవైద్యులు, కర్షకులుమాత్రమే సాక్ష్యముల కనధికారులని నిషేధించెను. మనుస్మృతి— దశ్యులు, నటులు, యంత్రకారులు మాత్రమే యనర్హులనెను. దశ్యులనగా 'కూలికి పనిచేయువారు,' 'కఠినహృదయులు', 'అనార్యదొంగజాతులు' యని మేధాతిథి బ్రాహ్మణుల యభిప్రాయము. జాతితో సంబంధములేకుండ కుటిలవైద్యులను, దోసకారులను, గారడీటక్కు, టమారి విద్యలను ప్రదర్శించువారిని నిషేధించుట గమనించవలసినదే. మనుస్మృతి జల్ల, మల్ల, నట, వేశనమతబోధకులను నికృష్టతరగతివారని సూచించెను. బృహస్పతి— కుటిలవైద్యులను, దుశ్శకునములను చెప్పువారిని, గ్రహశాంతికొరకు కర్మలనుచేయువారిని, (ఎక్కువగా బ్రాహ్మణులను) తదితరనీచవృత్తుల నవలంబించువారిని దొంగల

వలె పరిగణించెను. బౌద్ధ, హిందూసంఘములు రెండును నైతికలోపములచేతను, వృత్తులలోని హేయపద్ధతులచేతను, పరిశ్రమలలోని యసహ్యాస్వభావములచేతను కొన్ని జాతులను, వృత్తులను సమానముగానే గర్హించెను. కులధర్మము లెట్లు వృత్తుల నవలంబించుటలో సహాయము, నిర్బంధములను కలుగజేసెనో బౌద్ధ, బ్రాహ్మణ గ్రంథసాక్ష్యములవలన మనము కనుగొంటిమి. ఈశిల్పసంఘముల యితరముఖ్యవిషయములను కూడ మనము విచారించవలసియున్నది. పాలీగ్రంథములలో శిక్షావిధానమును గూర్చి యున్నదిగాని నారదస్మృతివలె షరతులును, ఖరారునామాలును కానరావు. 'వినయ' యను గ్రంథములో ఉపాధ్యాయ విద్యార్థుల ధర్మములు పూర్తిగావివరింపబడెను. వారిబాంధవ్యముయొక్క షరతులును, కాలమును కూడ యుదహరింపబడెను. కాని ఇందలి ధర్మములు శాస్త్రములు, మతము పవిత్రవిద్య మొదలగువాటికే చెందు

ను. 'జాతకము' లలో శిల్పవిద్యార్థిని గురించియున్నది గాని షరతులు, కాలనిర్ణయము మొదలగునవి కానరావు. 'కుశ జాతకము' లో యొక రాకుమారుడు, కుంభకారునివద్ద, మేదరివద్ద, పుష్పగ్రంధియొద్ద, వంటవానియొద్ద శిక్ష నభ్యసించినట్లు యిదివరకే చూచినారము. మరియొక 'జాతకము' లో యిద్దరు రాకుమారులొక్క గురువువద్దనే విద్యనేర్చుకొనినట్లును, ఆయన కింకను 101 మందిశిష్యులున్నట్లును యున్నది. అందరిలోను పెద్దవిద్యార్థి సహాయాచార్యుడుగా పనిచేసెడివాడు. విద్యార్థులు గురువులకు జీతము లిచ్చుటకూడ కొన్నిచోట్లకలదు. IV వ 'జాతకము'లో నిద్దరు వణిక్పుత్రులు తమగురువులకు చేరి రెండువేలనాణెములను జీతముగా నిచ్చినట్లు కలదు.

బౌద్ధగ్రంథములలో నన్ని శిల్పసంఘములు 'ప్రముఖు'డను వాని యొకనాయకునిచే స్థాపింపబడినట్లున్నది. కాని అన్నిసంఘములును ఒక్కనాయకుని కలిగియు

న్నట్లును, యతడు కాశీరాజ్యములో కోశాధిపతిగా నున్నట్లును మనకొక్కచోట కాన్పించుచున్నది. శ్రేష్ఠిమొదలగు చిన్నచిన్న సంఘముల నాయకులలోయున్న దెబ్బలాటలచే యిట్టి కేంద్రీకరణము జరిగినట్లు తోచుచున్నది.

వృత్తులు, శిల్పములు, వర్తకములు చాలవరకు స్థానికములుగా విజృంభించినట్లు కాన్పించును. కొన్నిగ్రామములో శిల్పములు ప్రత్యేకముగా వృద్ధిపొందిసమీపపట్టణములకు దోహదము నొసగెను. వేయికుటుంబములుగల కమ్మరుల గ్రామములు, 500 కుటుంబములుగల కర్రపనివాండ్ర గ్రామములు, 1000 కుటుంబములుగల పట్టణములు, కుంభకారులకు ప్రసిద్ధికెక్కిన గ్రామములు 'జాతక' గ్రంథములలో నెన్నియో యుదహరింపబడినవి. పట్టణములలోకూడ ప్రత్యేకశిల్పులకు ప్రత్యేకవీథులు కలవు. కాశీలో దంతపుపనివాండ్ర బజారులు, రంగులువేయువారిబజారులు, పువ్వులమ్మువారిబజారులు, సుగంధ

ద్రవ్యముల నమ్మువారి బజారులు యెన్నియో గలవని III, IV 'జాతకము'లలో నుదహరింపబడెను. శ్రీవస్థిలో వంటలవాండ్రి వీధులుకలవు. కొన్నిచోట్ల శిల్పములు ప్రత్యేకవీధులతో మితమై వాటికి చాకలివీధులు, వైశ్యవీధులు యనునామములు వచ్చెను.

శిల్పములు, వృత్తులు, వర్తకములు, స్థానికములైనట్లు సంస్కృతగ్రంథములలో కూడ గలదు. శూద్రిజాతికిచెందిన వ్యవసాయగ్రామములను, శాస్త్రి, మతాన్వేషణ నిరంతరాయమైన శాంతితో జరుపుకొనుటకనువగు యరణ్యములతో గూడిన బ్రాహ్మణ గ్రామములను, యంత్రాగారములున్న గ్రామములను, గనులతో గూడిన గ్రామములను, కలపయడవులను, ఏనుగులుండు యడవులను, పణ్యస్థలములను రాజు సృష్టించునని కౌటిల్యుని యర్థశాస్త్రములోకలదు. పట్టణములో వివిధ శిల్పములు, వర్తకములు వేరు వేరు వీధులలోనుండి పట్టణ

మంతటను సక్రమమైన పంపకము జరుగబడెను. ప్రతికులము, ప్రతిశిల్పము, ప్రత్యేక ప్రదేశములను కలిగియుండెను. 'మానసార' మనుశిల్పశాస్త్రి గ్రంథములో నంద్యావర్త మను గ్రామవర్ణనగలదు. అచ్చట యున్ని వర్ణములవారును ప్రత్యేకభాగములలో తమతమ ప్రత్యేక శిల్పములను కృషిచేసెడివారు. 13 వ శతాబ్దమునకు చెందిన యొకశాసనములో నొకగ్రామముయొక్క ప్లాను కలదు. అది 108 బ్రాహ్మణ కుటుంబములకు కావలసినంత గోప్రచార భూమితోను, క్రొత్తగావచ్చి స్థిరపడువారికి వలయు సౌకర్యములను, గ్రామాధికారులకు, యితర చేతిపనులు చేయువారికి జీవితభృతిని కలిగించుటకు వలయు భూములతోను యేర్పాటు చేయబడెను. చోళ, పాండ్య, టాండై దేశములలో బ్రాహ్మణగ్రామములు, వైఖానసగ్రామములు, జైనగ్రామములు యున్నట్లు ఉత్కలశాసనములో గలదు. ఈశిల్ప సంఘములకు వాని

లోని సభ్యులపై చాల 'నిఘా' కలదు. సభ్యులకును వారి భార్యలకును వచ్చు తగాదాలను సంఘము తీర్చెడిది. సంఘము యొక్క అనుజ్ఞ లేనిదే యాసంఘములోని సభ్యుని భార్యకు మతదీక్ష నొసగరాదని బౌద్ధదేవాలయములలో నొక చట్టము కలదు.

వర్తకసంఘము లీశిల్పసంఘము లంత యభివృద్ధి నొందినట్లు కాన్పించదు. వర్తకుడు దేశదిమ్మరి యగుటచే, నొకచో స్థావర మేర్పరచుకొని, యిరుగు పొరుగు సంబంధ బాంధవ్యములను గలిగినమీదట జరుగవలసిన పరిశ్రామిక సంస్థాపనల కతని కవకాశములు లేకపోయెను. ఐనను వర్తకులలో సంఘప్రవర్తన, కేంద్రీకృత కార్యదీక్ష కాన్పించుచునే యున్నది. 'కల్లక శేథి' జాతకములో నూరుగురు వర్తకులు కలసి యొక క్రొత్తగా వచ్చిన యోడలోని సరకును ఖరీదు చేసిన ట్లున్నది. II జాతకములో 500 మంది వర్తకులు కలసి యోడలలో

ప్రయాణము చేసినట్లున్నది. 700 వర్తకులు సుపారకుడను నావికుని తీసికొని తమయోడ కొక 'సహకార స్వేచ్ఛా పత్రమును' పొందినట్లు కాన్పించును. లొట్టిపిట్టలు మొదలగు జంతువులమీద సరకులను తీసికొని మెట్టదారులను వర్తకమునకు పోవు సంఘముల కొక నాయకు డుండెడి వాడు. ఎక్కడాగవలెనో, ఎక్కడ జంతువులకు నీరుపెట్టవలెనో, దొంగలభయము లెచ్చట కలుగునో, యేమార్గముగుండ పోవలెనో, ప్రస్రవ లెచ్చటకలవో మొదలగు వాటి నాతడే సూచించుచుండును.

భాగస్వాములుగా కలసి వర్తకము చేయుట చాల చోట్లగలదు. హిందూదేశమునుండి బాబిలనుకు పక్షుల నెగుమతిచేయు వర్తకములోను, ఉత్తరమునుండి కాశీ గుఱ్ఱములను దిగుమతి చేయుటలోను, శ్రావస్థిలోని వర్తకులు భాగస్వాములుగానుండి జాయింటుగా వ్యాపారమును సాగించుచు 500 బళ్ళ సామానును తీసికొని

వర్తకమునకు వెళ్ళుటలోను, శ్రావస్థిలోని మరియిద్దరు వర్తకులు భాగస్వాములుగాచేరి 500 బళ్ళసామానును వర్తకమునకు తీసికొని వెళ్ళుటలోను, కుండల వర్తకములోను, కాశీవర్తకు లిద్దరు 500 బళ్ళ సామానును తీసికొని జల్లాగ్రామములకేసి వర్తకమునకు వెళ్ళి ఎద్దులలోను బళ్ళలోను, తీసికొనివెళ్ళిన సరకులలోను సమాన హక్కు-బాధ్యతలను కలిగి యుండుటలోను- వీటన్నిటిలోను భాగస్వాముల పద్ధతియే యున్నట్లు 'జాతకము'లలో కలదు. II 'జాతకములో' యింతకన్న నెక్కువ కేంద్రీకరింపబడిన విశాల వర్తకవ్యాపారము సూచింపబడెను. శ్రావస్థిలోని కొంతమంది వర్తకులు జాయింటు వ్యాపారము సాగించి యదృష్టవశమున 'ఇనుము మొదలగు లోహముల గనులను కనుగొని' వాటినన్నిటిని యొక ధనాగారమున నిలువచేసి యుమ్మడిఖర్చున సంఘము యొక్క భోజన ఖర్చులను చేసికొనుచుండెడివారు. ఇం

కొక రకము భాగస్వాములు యెక్కువ దురాశాపాతకులై హతభాగ్యులైనవారు గలరు. కాశీలోని కొంతమంది వర్తకులు ఉజ్జయినికి వర్తకమునకు బయలుదేరి వర్తకములోను, భోగములలోను భాగస్వాములుగా నుండిరి. వారు తరువాత విషయభోగములలో మునిగిపోయిరని జాతకము లోనున్నది.

క్రీస్తుపూర్వము మూడునాలుగు శతాబ్దములలో, నేపాలు, టిబెటు చరిత్రలోని 'పూర్ణ 'యనుకథలో, సోపార పట్టణములోని వర్తకమునంతను యొకవర్తకసంఘము పాలించినట్లు బోర్నోఫుగారి తర్జుమాలో విశదమగుచున్నది. నారద, బృహస్పతి స్మృతులలో గూడ భాగస్వాముల చట్టము లున్నవి. ప్రతిభాగస్వామియు జాయింటు వర్తకములో తనకున్న భాగములనుబట్టి లాభనష్టములను, ఖర్చులను, పంచుకొనవలెను. తనయశ్రద్ధచేగాని, భాగస్వాముల యనుమతి లేకగాని, వారి యుద్దే

శ్యములకు వ్యతిరేకముగగాని యొక భాగస్వామివలన నష్టము వచ్చునేని, దాని నాతడే భరించవలెను. అట్లే యతని తెలివితేటల చేతనే ప్రత్యేక లాభము కూడ కలిగిన యెడల యతనికి ప్రత్యేక బహుమానము నీయవలెను. ఒకభాగస్వామి చేసిన కంట్రాక్టు అందరకును వర్తించును. తమ తగవులలో భాగస్వాములే న్యాయమూర్తులు. వారే సాక్షులు. భాగస్వాముల నిజాయితీ, ప్రమాణికము చేతనైనను, కఠిన పరీక్షలకు తాళుట చేతనైనను ధృవపర్చవలెను. ఒకభాగస్వామి చనిపోయిన యెడల యతని యావత్తు సామానును రాజుచే నియమింపబడిన యధికారులకు చూపి, వారివశము చేయవలెను. ఆభాగస్వామియొక్క నిజమైన ప్రతినిధి వచ్చి దానిని కోరువరకును నది రాజు యధీనములోనే యుండును. ఆభాగస్వామి యొక్క శూద్ర, వైశ్య, క్షత్రియ, జాతిని బట్టి రాజు వానియాస్తిలోని ఆరు, తొమ్మిది లేక పన్నెండవ

భాగమును తీసికొనును. మూడేళ్లవరకు దాని కెవరును తమహక్కులను నిరూపించు కొననియెడల నది రాజుదే యగును. బౌద్ధాయనుని ప్రకార మొకవత్సరమే చాలును. అది బ్రాహ్మణ విత్తమైనయెడల రాజు దానిలోని అయిదవ శతాంశమును తనభాగముగా తీసికొని మిగిలిన దానిని బ్రాహ్మణుల కిచ్చివేయును.

ఇందులో యనేకరకముల సహకార వర్తకములున్నట్లు న్యాయగ్రంథములలో కాన్పించును. ఇవి 'ధనము, కృషిచేయుట'—ఈ రెంటి మీదను యాధారపడియున్నవి. వీటి స్వభావము మన కిప్పుడు కాన్పించు లిమిటెడు భాగస్వాముల స్వభావముగాక, శిల్ప, కులసంఘముల స్వభావమువలె నుండును. ప్రాచీన భారతదేశములోని యార్థికజీవితములో సహకారపద్ధతి కెంతవిశాల ప్రాబల్యము కలదో న్యాయగ్రంథములలోని సంఘములే రుజువు చేయగలవు. మనకు (1) వర్తక సంఘములు (2)

వ్యవసాయ సంఘములు (3) చేతిపనుల సంఘములు (4) మతబోధక సంఘములు (5) యోధ సంఘములు (6) నాట్య, గాయక సంఘములు కలవు. జీవితమున కవసరమైన ఆర్థిక, సైనిక, పరిశ్రామిక, మత విషయిక మండలము లన్నిటిలోను సహకారమే కాన్పించుచున్నది. సహకారమే జీవితమని రుజువు చేయబడెను. ఈసహకార సంఘములు లేక కులసంఘములను నిర్మించుటను గూర్చిన సూత్రముల నిదివరలో కొన్నిటిని చూదియుంటిమి. సభ్యుని కుండవలసిన సామాన్య యర్హతలు గూడ కొన్ని సూచింపబడెను. వీటి యాధారముల మీదమాత్రమే సంఘముల నేర్పరచుటకు శక్యమగును. పైన చెప్పిన న్యాయ సూత్రములెంత యవసరములో యీనైతిక, మానసిక సంబంధమైన సూత్రములుకూడ యంత ప్రాముఖ్యమే. ఈక్రింద నుదహరింపబడు యర్హతలలో దేనినైనను కలిగియున్న వారీసంఘసభ్యులుగా నుండసర్హులు

(1) కులీనత (2) కార్యదక్షత (3) శక్తి, లేక పాటుపడుట (4) పాండిత్యము (శిల్పములో) (5) నాణెములజ్ఞానము (6) అక్కౌంటులో జ్ఞానము (7) నిజాయితీ (8) దేహదార్ఢ్యము. వీటిలో (5), (6) లు వర్తకమునకును (ప్రత్యేకముగా) (6) వ్యవసాయమునకును (4) శాస్త్ర శిల్పములకును (1), (4), (7) లు మతబోధకులకును (8) యుద్ధశాస్త్రములకును (2), (3) అన్ని సంఘములకును కావలసిన సామాన్యార్హతలని స్మృతిచంద్రికలోయున్నది (2), (3) దుర్బల శరీరులను (5) సంఘమునకేమియు ధనమునీయ జాలని, నిరాశ్రయులను బహిష్కరించుచున్నవి సంఘముయొక్క స్వభావమును బట్టి, దానిసామాన్య సిద్ధికి చేయు సహాయము ధనము కావచ్చును. లేదా యితర వస్తు సంపత్తి (బంగారము, ధాన్యము, ఇతర సుగంధాది ద్రవ్యములు) కావచ్చును. వారిచ్చు ద్రవ్యభాగములను బట్టి వ్యాపారములోని లాభ

నష్టములలోను, ఖర్చులలోను మాత్రమే కాక కార్యనిర్వాహణములో కూడ భాగ ముండును. అందరును పని చేయు భాగస్వాములే కావలెను. భాగస్వాముల విధులు స్మృతిచంద్రికలో వివరముగా గలవు. వారొకరి నొక రే విధముగాను వంచించకూడదు; వస్తువులను ధరప్రకారము కొనవలెను. ధరప్రకారము అమ్మవలెను. రాజునకు టోలుగేటులవద్ద నీయవలసిన సుంకము తప్పునని వస్తువుల స్వభావములనుగాని, మొత్తములనుగాని, మరుగపర్చరాదు. అట్లుచేసినచో టోలుగేటులు దాటినతర్వాత తెలిసినయెడల రెట్టింపు సుంకములు భాగస్వాముల వద్ద వసూలు చేయబడును. నారదస్మృతి ప్రకారము భాగస్వాములు వ్యాపారములో యుక్తముగా వ్యయమగు నీక్రింద ఖర్చులను భరించవలెను. (1) వస్తువులను కొనుట, అమ్ముట లోనగుఖర్చులు. (2) అవసరమైన ప్రయాణమునకగుఖర్చులు (3) కూలీలకగు ఖర్చులు (4) బుణములను

రాబట్టుకొనుట కగు ఖర్చులు (5) సరకుల కగు పడవ, బళ్ళ ఛార్జీలు వగైరా (6) వాటిని, యితరసొత్తును కాచికొనుట కగు ఖర్చులు. ఒక్కొక్కప్పుడు ఒక భాగస్వామియే అందరి తరపున మేనేజింగు డైరెక్టరు (వ్యవహారకర్త) గా నుండవచ్చును. వర్తక భాగస్వాములందరును కలసి తమ వస్తువుల ధరలను నిర్ణయింతురని కౌటిల్యుని యర్థశాస్త్రమున యున్నది.

దగా కనిపించినయెడల సంఘమునుండి వెడలగొట్టి వానిభాగమునకు వచ్చులాభమును కూడ లాగికొందురు. అశక్తుడైపోయిన భాగస్వామి తనపనిచేయుట కింకొకనిని, నియమించ వచ్చును. దొంగల వలనగాని, రాజువలనగాని, అగ్నిహోత్ర, వరద భయముల వలనగాని, తన స్వశక్తిచే సంఘముయొక్క యాస్తిని కాపాడిన సభ్యునకు ప్రత్యేకముగా లాభములోని పదవభాగ మీయబడును. వేరువేరు సంఘములకు ప్రత్యేకముగా చేయ

బడిన షరతులు కొన్నిగలవు. లాభనష్టములను, ఖర్చులను, భాగములనుబట్టి పంచుకొనవలె నను సూత్రము సర్వత్ర ప్రతిసంఘమునకును వర్తించును. వ్యవసాయ సంఘములలో భాగస్వాములు పశువులను, పనిచేయు మనుష్యులను, విత్తులను, పరిశ్రామిక పనిముట్టులను సమానముగానే తీసికొని రావలెను. వీటిలో యేవైనను నష్టమైన యడల వాటి నా భాగస్వామియే తిరుగ భర్తీ చేయవలెను.

శిల్పసంఘము లనేకములుగా గలవు. బృహస్పతిలో పేర్కొన బడినవి. (1) స్వర్ణకారులు (2) రజితకారులు (3) సీసము, తగరము మొదలగు లోహములతో పనిచేయువారు (4) వడ్రింగులు (5) అశ్మసంస్కర్తలు (రాతిపని చేయువారు)*(6) తోళ్ళపనులుచేయువారు (తాళ్ళు, పట్టుబంతులు, ఎముకలు మొదలైనవాటితో పనిచేయువారు) ఈ చేతిపనులు చేయువారంద

రును తమరుచేయు పనియొక్క స్వభావమును బట్టి, లేదా చేసిన పని నేర్పరితనమును బట్టి లాభములను పంచుకొనవలెను. కాత్యాయనుడు యీశిల్పసంఘములలో వారి పని నిపుణతను బట్టి శిష్య, అభిజ్ఞ, కుశల, ఆచార్యయని నాలుగు తరగతు లుందురని చెప్పుచున్నాడు. శిష్యుడు నూతన విద్యార్థి. అభిజ్ఞుడు సంపూర్ణ జ్ఞానముగల శిల్పి. కుశలుడు అట్టిశిల్పులలో నేర్పరి. ఆచార్యుడు నూతన మార్గప్రవర్తకు డని వ్యవహారమయూఖములో గలదు. ఈనాలుగు తరగతులు, వారివారి యాధిక్యతలను బట్టి వరుసగా చెప్పబడెను. వీరు వరుసగా ఒకటి, రెండు, మూడు, నాల్గు భాగములుగా తమజీతములను లేక లాభములను పంచుకోవలెను. గృహమును, దేవాలయమును కట్టిన సంఘముయొక్క నాయకుడు, చెరువు త్రవ్విన సంఘముయొక్క నాయకుడు, లాభములో రెండుభాగములను పంచుకొనును.

నర్తక, గాయక సంఘములు కూడగలవు. మద్దిల వాయించు తజ్ఞునకు ఒకటిన్నర భాగము వచ్చును.

మతబోధకులకు కూడ తమసభ్యులను నడిపించుటకు సంఘము కలదు. యజ్ఞములకు వచ్చు వేతనములను పదహారుగురు ఋత్విక్కులును, యీవిధముగా పంచుకొనవలెను. నాలుగు తరగతులలోని శ్రేష్ఠులును నూటికి 48 చొప్పున, రెండవ తరగతివారు 24 చొప్పున, మూడు నాలుగు తరగతులవారు వరుసగా 16, 12 చొప్పున పంచుకొనవలెనని మనుధర్మశాస్త్రములో కలదు. ఇంకను కొన్నిధర్మములు కలవు. ఒకయజ్ఞమును చేయుట కొప్పుకొనిన ఋత్వికుడు కొంతవరకు చేసి తనపనిని విడిచి వెళ్ళిపోయిన యడల తోడివా రతనికి, యతను చేసిన పనికి మాత్రమే యీయవలెను. ఒక ఋత్వికునకు పని చేయుచుండగా నేదేని యవాంతరము వచ్చినయడల దానిని మరొకరు పూర్తిచేసి యాఫలమునుకూడ నతడే

యనుభవించవలెను. తగినంత కారణము లేకుండ పనిని విడిచిపోయినవానిని దండించవలెను.

సైనిక సంఘములకు కూడ కొన్ని సూత్రములు కలవు. దోపిడీలోని భాగములు సరిగా పంచిపెట్టబడును. అట్టిసంఘముశత్రుదేశమును దోచుకొనుటకు రాజుచేపంపబడినయడల మొదటిభాగము దానిలోని యూరవవంతు రాజున కీయవలెను. తక్కిన దీవిధముగా పంపకము గావలెను. దోపిడీసంఘముయొక్క నాయకునకు నాలుగు భాగములు. తన ప్రత్యేక వీరత్వమును చూపినవానికి మూడు భాగములు. మంచిశక్తినిప్రదర్శించిన వానికి రెండు భాగములు. తక్కిన సామాన్యులందరకు సమభాగములు. ప్రబలమైన శత్రువును దోచుకొనునపుడే యీచట్టములువర్తించునని వీరమిత్రోదయములో కాత్యాయనుడు చెప్పుచున్నాడు. దుర్బలశత్రువుమీదకు పోయినపుడు రాజుకు పదవభాగము మాత్రమే వచ్చును. వివాద

రత్నాకరములో మాత్ర మివి దూరమునన్న శత్రువును, దగ్గిరనున్న శత్రువును దోచుకొనుట కేర్పడిన చట్టము లని యున్నది. ఈసంఘములలో యెవరైనను శత్రువుచే బంధింప బడినపుడు వానిని సంఘముయొక్క ఉమ్మడి ఖర్చు మీద విడిపించవలెను. ఆసంఘ నిధిలోనున్న సభ్యుల భాగములను బట్టియే యీఖర్చు పంచిపెట్టబడును.

మన యిప్పటి అప్పునిచ్చు సంఘములు లేక బ్యాంకులవలె అప్పుడును ధనమును వడ్డీకిచ్చు సంఘములు కలవు. వారు బంగారమును, వెండిని మాత్రమేగాక ధాన్యములను, సుగంధాది ద్రవ్యములను కూడ నప్పిచ్చెడివారు. బంగారము, వెండి విషయములలో అప్పుతీర్చవలసిన కాలనిర్ణయము లేక ఋణస్థులకే యది విడిచి పెట్టబడెను. పాడైపోవు స్వభావ ముండుటచే తక్కినవాటి విషయమై కాలనిర్ణయ మవసరము. అప్పు వసూలు చేయుట కీసంఘ మంతటికిని బాధ్యతకలదు. జాయింటు

అప్పులో విడిగా తనభాగమును మాత్రమే వసూలుచేసికొన యత్నించు సభ్యుడు తనవడ్డీని కోల్పోవును. వ్యక్తులకు వర్తించు అప్పులకు చెందు యితర సూత్రము లన్నియు సంఘములకును వర్తించును.

2

శాసనములు శిల్పసంఘములను, వర్తక సంఘములను గురించి పైనవివరింపబడిన సాహిత్యసాక్ష్యములను బలపరచి నూతన హాంశములను గూడ తెలియజేయుచున్నవి. వర్తక వ్యాపారములలో యార్జించిన ధనమును సంఘములును, వణిక్పుత్రులును 'చేతికియెముకలేనట్లు' మతవిషయిక ధర్మకార్యములకును, యితర ధర్మకార్యములకును వినియోగించినట్లు కాన్పించును. కార్లిలోని చైత్యగుహాలు వైజయంతిలోని యొకశ్రేష్ఠియొక్క దానము. మధుర జైనవిగ్రహ శాసనప్రకారము వేని యనుయొక శ్రేష్ఠిభార్య భగవానుని చతుర్ముఖ

విగ్రహమును దానముచేసెను. మహారాజ దేవపుత్రహు విష్కుని కాలములో ఆర్యరుద్రదాన యను శ్రేష్ఠి 'అర్హ్వాతి' యనునొకజాతివారు ప్రార్థనలను సలుపుటకు 'నంది విశాల' యనునొకగజవిగ్రహమును దానముచేసినట్లు మథుర జైనగజశాసనములో కలదు. అశోకుడు మొదలు క్రీస్తుతరువాత ఒకటవ శతాబ్దమువరకు చెందియున్న శాంచిస్థూపశాసనములలో యనేకమందివర్తకులు దానములు చేసినట్లు నిదర్శనములున్నవి. అమరగ్రామములోని సామనేర యనుశ్రేష్ఠి దానము (నె 184 శాసనము) కురారవాసి యగు 'నాగపీయుని' స్తంభము; సిహాయనువాని దానము; గోహనీపాద వాసియగు నాగదత్తుని దానము; నగిల యను శ్రేష్ఠిదానము; కందదీగ్రామ వాసియగు శ్రేష్ఠిభార్య దేవభాగయొక్క దానము; బుద్ధపాలితుడను శ్రేష్ఠిదానము; నాగ యనువైశ్యస్త్రీ దానము; నాగపీయ, సంఘ, యనుతండ్రి కొడు

కులదానములు; 190 నెం. శాసనములో రాజశ్రీ శాతకర్ణియను రాజుయొక్క అవశేసుడు, (చేతిపనులు చేయువారిలో పెద్ద) వసిష్ఠికొడుకగు ఆనందుని దానము; కన్హేరిలోని బౌద్ధుల గుహాశాసనములు వర్తకులయొక్క, శిల్పులయొక్క దానములను చూపుచున్నవి. కళ్యాణనగరము యొక్క స్వర్ణకారుడు సామిదాత యనువాడొక పానీయకమును (నీళ్ళతొట్టి) దానము చేసెను. నె 987 వ శాసనము వణిజుల చైత్యదానమును చూపుచున్నది. దానిని కట్టిన వారిలో అపరేణుకు డను వైశ్య ఓవరుసీరు, సీవధకులను (రాతిపని చేయువారు) నాయకమిశ, కధిచక, మహాకతాక, మిథిక (Polisher.) మొదలైన కూలివాండ్రు కలరు. నెం 995 సోపరాగపట్టణముయొక్క వర్తకుడైన సామికు డనువాడు పోధి యను తొట్టెను దానముచేసినట్లు చూపును నెం 998 వేన యనుగుహ, పానీయపోధి, ఆసన పధిక (బెంచీలు)

కుర్చీ, చకమ (A walk) మొదలైన వాటిని ధాయయను వైశ్యుడు దానముచేసెను. నెం 1000 ఇసిపాలుడను వర్తకుడొక గుహను, తొట్టెను యిచ్చినట్లున్నది. నె 1001 ఒకవర్తకుని గుహదానమును చూపును. నె 1005 సోపరాగ పట్టణముయొక్క నాగపాలిత యనుమణికారకుని (Jeweller.) గుహదానము, నె 1024 అపరేణు యను కళ్యాణ వణిక్పుత్రుని గుహ, కొఠ (హాలు) దానమును; 1032 ఒకకళ్యాణ పట్టణముయొక్క నందు డను కమ్మరి పధ (త్రోవ) దానము; నె 1202, 1203, 1204, లు సిద్ధాత యనుయొక అవశేనుడు చేసిన వేలగిరిచైత్యయొక్క అయిదు సింహద్వార ప్రవేశ స్తంభములు; నె 1298 నందభూతుడను మరియొక యవశేనుని దానము, 'కుడా' బౌద్ధగుహలోని నె 1063, 1064, వసులానక యను శ్రేష్ఠి ఒకగుహ, పోధిదానముచేసెను. సంఘారకీత యనునొక వైశ్యుని భార్య యొకలేన యొకచైత్యహాలు దానము

చేసినట్లు మహాబౌద్ధ గుహలోని 1073 చూపుచున్నది. ఉత్తరకనరా జిల్లాలోని వైజయంతీ లేక వనవాసి యను పురశ్రేష్ఠి, భూతపాలుడు జంబూద్వీప మంతటిలోను వన్నెకెక్కిన శైలాగారం (గుహావాసము) మును దానముచేసినట్లు కార్లి బౌద్ధశాసనములలో కలదు. 1109 ఆనందుని కొడుకైన పుశ్యయను వణిక్పుత్రునిదానము. ఈ విధముగా ఆ యా నెంబర్లుగల శాసనములు అనేక దానములను రికార్డుచేసెను వణిక్పుత్రులు, కులపెద్దలు, గ్రామములలోని సంఘముల యొక్క అవశేనులు మొదలగు వ్యక్తుల దానములేకాక గ్రామములు, పట్టణములు, సంఘములు మొదలగునవి చేసిన సముదాయిక దానములుకూడ యనేకముగలవు. కరహాకత యను పట్టణము చేసిన దానము భర్హూత బౌద్ధరాతిశాసనములో 65 కలదు. శాంచిస్థూపశాసనములలోని 285 లోను 10 శాసనములు సంఘములు, కుటుంబములు చేసినదానములను చూ

పుచున్నవి. వీటిలో వెజాజగ్రామ దానము, పాదుకులిక గ్రామదానము; ధర్మవర్ధనలోని బౌద్ధగోష్ఠి చేసిన దానము; (గోష్ఠియనగా ఒక దేవాలయము లేక యితర ధర్మకార్యము తరపునపనిచేయు ధర్మకర్తలు) విదిశ గ్రామములోని బారులమిశ గోష్ఠియొక్క దానము కలవు. విదిశ గ్రామములోని దంతపుపనివాండ్రందరును ఒక శ్రేణిగా చేరి రూపకర్మను (Carving) చేసినట్లు నెం 200 శాంచిస్థూప శాసనములోకలదు; ఉజ్జయినిలోని వాకిలీయ కులములును, నాగిలు డను యొకప్రసిద్ధుని బందుగులును దానముచేసినట్లు కలదు.

ఒకధమ్మికశ్రేణి ధాన్యవర్తకులు ఒకశతగభ (ఏడుగదులున్నగుహ) ను, ఒకపోధిని సమర్పించినట్లు జున్నారు బౌద్ధగుహ శాసనములోకలదు.

B. C. 200 వత్సరముల పూర్వముకు చెందు చున్న భట్టిప్రోలు శాసనములలో గోష్టులు, సంఘములు

చేసిన యనేకదానములున్నవి. నెం 3 గోష్ఠిలోని సభ్యుల పేరుల నుదహరించుచున్నది. నెం 6 సాగతి 'శ్రేణి' లోని సభ్యులొక మజూషమును, (పెట్టె) సాముగను (స్పటికపుపెట్టె) సాముగను (రాతిపెట్టెను) దానము చేసిరి. సింహగోష్ఠియొక్క ప్రధానియైన కుబీరకు డను రాజీశ్రేణిలో ముఖ్యుడు. నెం ౮ లో సంఘములోని సభ్యుల పేర్లుగలవు.

దశపురాధినాథుడైన బంధువర్మనుని పట్టణము లో పట్టునేత నేయు వర్తకసంఘము వారాపరిశ్రమలో నముపార్జించిన విత్తముతో యసమానమైన గొప్ప సహస్రకిరణభాసమానుడైన సూర్యదేవుని దేవాలయమును కట్టించినట్లు బంధువర్మ, కుమారగుప్తుల మందసార శాసనములో గలదు. తరువాత యితర రాజుల కాలములో యీ దేవాలయము పాడుపడిపోయెను. ఆ సంఘమే తిరుగ దానిని బాగుచేయించి యథాస్థితికి దెచ్చె

ను. ఆసంఘము చిరంజీవి యైనట్లు దీనివలన మనకు తెలియుచున్నది. ఈపట్టునేత సంఘమువారు తమజన్మస్థానమును వీడి యితరప్రాంతములకు పోయి అక్కడ యనేక వర్తక సంబంధమైన యదృష్ట, దురదృష్టములకు లోనై చివరకు తగినంత భాగ్యమును సంపాదించి యాదేవాలయమును పునరుద్ధరించినట్లు కలదు. వీరిలో కొందరు యితరవర్తకములను కూడ చేబట్టిరి. వృత్తులను మార్చుకొనుటలోను, పరిశ్రమల నవలంబించుటలోని చలనమునకును నిది మరియొక నిదర్శనము.

ఒకబ్రాహ్మణుడు సూర్యదేవాలయమును కట్టించి దాని యాస్థినంతను రెండుషరతులతో యింద్రపురములోని తేలీల సంఘమున కిచ్చివేసెను. (1) ఈసంఘ మెప్పుడును సంపూర్ణమైన యాంతరంగిక సామరస్యమును కలిగియుండవలెను. (2) ఈదేవాలయమునకు ప్రతిరోజు 2 పలముల నూనెను సప్లయిచేయుటకు శాశ్వతమైన యేర్పాటు

చేయవలెను. ఈరెండుషరతులును నెరవేరుచున్నంతకాలమాసంఘము వారాగ్రామమును విడిచివెళ్లినను ఆ యాస్తి వారి దగుట కెట్టియభ్యంతరమును కలుగజాలదు. ఇది స్కందగుప్తుని ఇందూరు తామ్రశాసనములో కలదు.

దక్షిణహిందూదేశములోని కొన్ని శాసనములలో యిటువంటిదానములే కనిపించుచున్నవి. దేవాలయములలో దేవునియెదుట నిత్యము ఒకయఖండము నూనెతో గాని నేతితో గాని వెలుగించుటకు చేసిన దాన మతిసామాన్య పవిత్రదానము. గొల్లసంఘములవారాదానములకు విలువను ధనరూపములోగాని, గొఱ్ఱెలు, గేదెలు, గోవులు మొదలగు పశురూపముగ గాని దాతలనుండి తీసికొని యాపని నిరంతరము జరుగునట్లు శాశ్వత యేర్పాటులను చేసెడివారని తంజావూరులోని కొన్నిశాసనములు సూచించుచున్నవి. ఒకదీపమును వెలిగించుటకు 96 గొఱ్ఱెలు లేక 48 ఆవులు లేక 16 గేదెలు అనులెక్క

కలదు. ‘ఈపశువులను తీసికొనిన గొల్లలు, వారిబందుగులు, వారిబందుగుల బందుగులు కూడకలసి సూర్యచంద్రులు తిరుగు నంతకాలము, అఖండముకు ఒక ‘ఉరక్కు’ నెయ్యిచొప్పున ప్రతిరోజు దేవునికోశాగారమునకు సప్లయి చేయవలెను.’ అనిహల్ట్సు వ్రాసిన, ‘దక్షిణహిందూ శాసనములు’ అను పుస్తకములో కలదు. రాజేంద్రచోళదేవుని తంజావూరు శాసనములో పైనచెప్పిన భాగస్వాముల పంఖిణీమీదనే యొకసభ్యుడు నిరంతరము ఒకదీపమునకు కావలసిన నెయ్యి సప్లయిచేయుటలో సంఘమంతయు బాధ్యత వహించెను. ఆశాసనములో యిట్లున్నది. ‘ఈగ్రామములోని యీక్రింద పేర్కొనబడిన గొల్లలమైన మేమందరము ఒకయఖండమును నిత్యము శాశ్వతముగ వెలిగించుటకొరకు నెయ్యి సప్లయి చేయుటకు 90 గొఱ్ఱెలను తీసికొనిన ‘యిరనుసత్తను’ అను యీ గ్రామములోని గొల్లవానికి సెక్యూరిటీగా యుంటిమి. ఇత

నుసత్తను ప్రతిదినము ఒక ఉరక్కు నెయ్యి సప్లయి చేయునట్లు మేము చేసెదము. అతడు చనిపోయినను, పారిపోయినను, ఖయిదులోపడినను పైన యుదహరింపబడిన మేమందరము సూర్యచంద్రులు తిరుగునంతవరకు ఒకయఖండమునకు కావలసిన నెయ్యి సప్లయిచేయుటకు బాధ్యులమగుచున్నారము.’ శాసనములో దీపమును దానముచేసిన దాతపేరు కూడకలదు. అనేక షరతులతో గూడిన సంఘబాధ్యతలను గుర్తించిన యీశాసనములోని చట్టసంబంధ పదముల కూర్పు యిప్పటి సహకారసంఘములకెంతమాత్రమును తీసిపోదు! కంట్రాక్టులోని కాలనిర్ణయము సంఘముయొక్క చిరజీవనమును తెలియజేయుచున్నది. నియమింపబడిన వ్యక్తి సభ్యులు చనిపోయినను, సంఘములోని సభ్యులందరును మారిపోయినను, సాముదాయిక జీవితము మాత్రము నిరంతరాయముగా సాగుచునేయుండును. ఈసంఘము లాహూకులములకు బ్యాంకుల

వలె గూడపనిచేసెను తమ ధర్మకార్యములు, భగవదారాధన, అవిచ్ఛిన్నముగా, శాశ్వతముగా జరుగుట కీసంఘముల యమృతత్వ స్వభావముచే ధార్మికులు దానములకు వినియోగించు ధనము నీసంఘములలో యుంచెడివారు.

ఈసంఘములు బ్యాంకులుగానుండుటచే నివి సంఘములో ధర్మకార్యములను, పవిత్రదానములను పురిగొల్పెను. వాటిమతప్రయోజనము సర్వత్ర గ్రహింపబడెను. ప్రజలు ఆ లాభమును పూర్తిగా వినియోగించుకొని ధన్యులైరి. ఉత్తరహిందూదేశములో ననేక శాసనములు దీనిని రుజువు చేయుచున్నవి. క్రీస్తుపూర్వము రెండవ శతాబ్దములో, మౌర్యుల పరిపాలనలోని నెం 12 నాశికగుహాశాసనములో యిట్లున్నది. నహపాణుని (రాజు) అల్లుడు, ఉసవదత్తుడు, 'ఈగుహను ఈసంఘమునకిచ్చెను. దీనికితోడు 3000 కహాపణములను (నాణెములు) మూల

ధనముగా నొసగెను. ఈగుహాలో నివసించు సంఘసభ్యులందరకును జాతి, మత, దేశ వివక్షత లేకుండ నీధనముపై వచ్చు యాదాయమును బట్టలకొరకును, ఇతర బాహ్యజీవితమునకును (కుశాన) వినియోగింపబడవలెను. ఈ ధనములో 2000 గోవర్ధనలోనున్న నేతసంఘములో నూటికి నెలకు ఒకప్రతిక వడ్డీచొప్పునను, 1000 మరియొక నేతసంఘములో నూటికి నెలకు పదికలో ముప్పాతికవంతుచొప్పునను వడ్డీకి వేయుడమైనది. ఈమూలధనముమీద వచ్చు వడ్డీ ననుభవించవలసినదే గాని అది తిరిగి యివ్వబడదు.' ఇక్కడ రెండు నేతసంఘములు ధర్మనిధులవుగా నుంచుటకు బ్యాంకులవలె శాశ్వతముగా ధనమును తీసికొనెను. ఈమూలధనమును వారు కదపక దానికి బాధ్యులై యుండవలెను. ఈబాధ్యతతో దానిని వారు తమ వ్యాపారములకు బ్యాంకులవలెనే వినియోగించవచ్చును. కాని ఆధనమును వారట్లుపయోగించుకొనినందులకు

దానిపైన కొంతవడ్డీని, నిర్ణయించుకొన్నప్రకార మా గ్రాంటులో చెప్పబడిన ధర్మమున కీయవలెను. ఈవడ్డీని క్రొత్తబట్టలను సన్యాసులకొరకు కొనుటకుగాను శ్రావణమాసములోని వస్త్రోత్సవదినమునకు పూర్వ మీయవలెను. 2000 మీదవచ్చువడ్డీ బట్టలకొరకు ఖర్చుపెట్టబడును. 'నాగుహాలో నివసించు 20 సన్యాసులకు ప్రతివానికి 12 కహాపణములు బట్టల కీయబడును. మిగత 1000 కహాపణముల మీదవచ్చువడ్డీ వారికి పైఖర్చుకొర కీయబడును.' ఈసంఘబ్యాంకులు తమరు తీసికొనిన మూలధనముమీద ఒకటి, నూటికి సంవత్సరమునకు 12 చొప్పునను, రెండవది 9 చొప్పునను వడ్డీనిచ్చెను. ఈరోజులలో ధనికులు అప్పిచ్చు వడ్డీరేటులను, ముఖ్యముగా పల్లెటూళ్ళలోని రేటులను, చూచితిమేని ఈరేటులెంత మాత్రము హెచ్చురేటులు కావు. పైగా వాటితక్కువ వడ్డీరేటులు ఆబ్యాంకులయొక్క శాశ్వతస్థితిని, సురక్షిత

మును చాటుచున్నవి. వాటి పటుత్వము, చిరాయువు, యోగ్యస్థితి చూచి రాజులు, చక్రవర్తులు కూడ తమ ధర్మములను, మూలధనమును ఆబ్యాంకులలోనే వేయుచుండిరనినపుడు వాటిని గురించి యింకేమి చెప్పవలెను! నెం 15 నాశికాశాసనములో మరియొక రికార్డుకలదు. 'ఈత్రిరశ్మిపర్వతముమీదనున్న యాశ్రమములో నివసించు సంఘమందరకును జాతి, మత, దేశ, వివక్షతలేకుండ రోగములు వచ్చిన రోగుల నివారణకొరకు మందులకుగాను ఆచంద్రార్కముగా నుండునట్లు గోవర్ధనలోని కుండలుచేయువారి సంఘములో 1000 కార్షాపణలును, ఔదయాంత్రికసంఘము (నీటియింజనులతో పనిచేయువారు) లో 2000, తేలీలసంఘములో 500 లును యుంచబడెను.' జునారుబౌద్ధశాసనములో మరియొక రికార్డు కలదు. ఒకసంఘసభ్యుడగు ఆనుధుమ యనువాడు కరంజవృక్షములను పాతుటకు వదాలికలో తనకున్న భూమి

మీాద వచ్చు ఆదాయమును, మరి చెట్లను పాతుటకు మరియొక భూమిమీాదవచ్చు ఆదాయమును తనసంఘములో వేసెను. మరియొక శాసనము ఇట్టిపనికారకే వశకార (మేదర)సంఘములోను, కాశకార (కంచర) సంఘములోను ధనము నుంచినట్లు రికార్డు చేయుచున్నది.

దక్షిణహిందూదేశములో కూడ నిట్టిసంఘము లనేకములుగానున్నట్లు రుజువగుచున్నది. అందులో ఇంకను ఎక్కువముఖ్యమైన హాంశములుండుటచే గమనీయార్హముగానున్నది.

దక్షిణహిందూదేశములోని ధర్మము లన్నియు రెండు సంఘములనుండి అనగా స్వపరిపాలన ననుభవించుచున్న పరిశ్రామిక సంఘములనుండియు, రాజ్యపాలనను జరుపు సభ (assembly) లనుండియుకూడ వచ్చినట్లు కాన్పించును. పైసంఘములవలె యీాసంఘములుకూడ మైహికాముష్మికదానములను కలిగియుండెను. నెం 261

మద్రాసు శాసనముల రిపోర్టులో నిట్లుకలదు. 'కంచి, ఆసమీాపగ్రామములు, 24 నగరాలు ఈమూడుచోట్లనున్న తేలీలును సభచేసి తమజాతిధర్మముగా దేవాలయమునకు దానియావరణలోనున్న నూనెమిల్లుల మామూలు సుంకముతోపాటు, మరికొంతనూనెను, మిల్లు ఒకటికొక కాసును యిచ్చుటకు తీర్మానించుకొనిరి. దీనితో ప్రభుత్వమువారి కీయవలసిన పన్నుపోలేదు; దానికితోడు ఐచ్ఛికముగా వారీపన్నును కూడ తామే విధించుకొనిరి. నెం 442 మరియొక రికార్డును చూపుచున్నది. మరియొక తేలీసంఘమువారు తాముచేయు వ్యాపారసరకులైన మిరియాలు, చీరెలు, పోకచెక్కలు, దారము, ఉప్పు, ధాన్యము, గుడ్డములు మొదలగు వాటిమీాద నూటికికొంతచొప్పున తీసి దానముచేసిరి. వర్తకసంఘముల దానములు కూడ గలవు. నెం40-ఒకవర్తకసంఘమువారు శివరాత్రి యుత్సవము చేయుచుటకు పన్ను

విధించుకున్నట్లు చూపుచున్నది. నెం 377, 378-లో అయ్యావోలులోని వర్తకసంఘము సుంకములను విధించుకొని దానము చేసినట్లున్నది. నెం 439 - హేన్సియాటిక్ లీగు (ఐరోపాలోని గొప్పవర్తక సంఘము) వంటి వర్తక సంఘముయొక్క దానమును చూపుచున్నది. నెల్లూరు జిల్లాలోని క్రిష్ణపట్టము రేవులో యెగుమతి, దిగుమతి యగుప్రతిబస్తామీదను దానిఖరీదులో నూటికి పావలాచొప్పున, నాడు, పట్టణ, గుట్టలలోని వర్తకులును, అయిదు మండలములలోని వర్తకులును, విదేశీయులును దానముచేయుచున్నారు. నెం 3 200 A D. లో కావేరికి ఉత్తర దక్షిణములనున్న మరియొక 18 పట్టణములలోని వర్తకులు దానముచేసినట్లున్నది. దక్షిణార్కాటు జిల్లాలోని తిరువామనల్లూరు అనుగ్రామ దేవాలయములలో పది, పదకొండు శతాబ్దములకు చెందిన శాసనము లెన్నియో కలవు. మొదటి పరంతకుని 900-

940 A. D. శాసనములలో నిట్లున్నది. అతని పట్టపు రాణి సేవకులలో నొకడు రెండు శాశ్వతదీపములను దీపస్తంభములను యిచ్చెను. ఆదీపముల కొరకు '90 చావు, వృద్ధాప్యము లేని' బలిసిన గొఱ్ఱెలనిచ్చెను. అనగా చనిపోయిన గొఱ్ఱెలను, పాలుయిచ్చుట మానినవాటిని ఆలోపుగా పెరిగిన గొఱ్ఱెపిల్లలనుండి భర్తీచేయవలెను. ఈ దాన మందరు మహేశ్వరుల రక్షణలోను యుండవలెను. మరియొక శాసనము పరంతకుని కుమారుడైన రాజాదిత్యదేవుని పట్టపురాణియొక్క దానమును సూచించుచున్నది. ఆమె యొక దీపమును దానముచేసి దానికొరకు 100చావు,వృద్ధాప్యము లేని గొఱ్ఱెలనిచ్చెను. 70 పలముల దీపస్తంభమునుకూడ నిచ్చెను. రాష్ట్రకూటరాజైన మూడవ క్రిష్ణుని కాలములోని మరియొక శాసనము నందిట్లున్నది. మిలాడు నాయకుడైన యొకడొక దీపస్తంభమును దీపమును దానముచేసి దానికొరకు గ్రామసభ

(assembly) కు 10 కలంజుల బంగారము నిచ్చెను. ఆ గ్రామ సభ సభ్యులీవిధమైన యొక ఖరారును వ్రాసి యిచ్చిరి. 'సభ (assembly) సభ్యులమైన మేము ఈపది కలంజుల బంగారమును తీసికొని, ప్రతి సంవత్సరము నూరు 'నాలీ'ల నెయ్యి తీసికొనివచ్చి, 'మాదేవి' యను (పట్టపు రాణిపేరు) కొలతతో కొలిచి, సూర్యచంద్రులుండునంత కాలము యివ్వగలవారము.' మరియొక శాసనము శకవత్సరము 875 లో యిట్లున్నది. ఒక డొక దీపమును దానముచేసి దానికొరకు 100 చావు, వృద్ధాప్యము లేని గొఱ్ఱెలను గ్రామసభ కిచ్చెను. 'మేమీగొఱ్ఱెలను 100 ని తీసికొని సూర్యచంద్రులుండువరకును దీపమును వెలిగించగలందులకు నెయ్యి పోయగలవారము.' మరియొక శాసనములో మరియొక దీపముయొక్క దానము కలదు. దీనికి ప్రతిరోజు ఒక 'ఉలక్కు' నెయ్యి మాదేవి కొలతతో కొలిచి పోయగలవార మని యా గ్రామస్తు లొప్పుకొనిరి.

తిరుకొక్కవలూరు శాసనములలో మరికొన్ని ముఖ్యాంశములు కలవు. అందులో యొక శాసనము A. D. తొమ్మిదవ శతాబ్దములోని విజయనంది విక్రమవర్మ నాటిది. మలాదు గ్రామమునతిరువీరత్తన దేవాలయములోని పెరుమాళ్వారికి సమర్పించిన దీపము. దీనికొరకుపూర్వపు 'కాసు' వన్నెకుతీసిపోని 15 కలంజుల బంగార మొకగ్రామ సంఘమున కీయబడెను. వారొక ఖరారునువ్రాసియిచ్చిరి. 'ఈగ్రామవాసులమైన మేమీ 15 కలంజులబంగారమును తీసికొంటిమి. దీనివడ్డీనుండి మేము ప్రతిరోజున ఒక ఉలక్కునూనెను పోయగలవారము. B. C. యను మరిరెండు శాసనములలో 12 కలంజుల బంగారమును తీసికొని 'దానివడ్డీతో' రాత్రింబవళ్ళు ఒకశాశ్వత దీపమును వెలిగించుటకు గ్రామస్తు లంగీకరించిరని కలదు. D. యనుశాసనములో 15 కలంజుల బంగారము నొక గ్రామస్థులు తీసికొని దానితో నొకశాశ్వత దీపమును రాత్రింబవళ్ళు

వెలిగించుటకు కలంజు ఒకటికి నెలకొక ‘ఉరి’ నూనెను యిచ్చుట కంగీకరించిరి. ఈశాసనమును, మొదటిశాసనమును గ్రామసభలు తమయొద్దయుంచబడిన మూలధనము మీద ఏరేటుచొప్పున వడ్డీనిచ్చెనో తెలియజేయుచున్నవి. పైలెక్కప్రకారము 15 కలంజుల బంగారము 180 ఉరీల నెయ్యి విలువను సంవత్సరమునకు వడ్డీనిచ్చునట్లు తేలుచున్నది. E. F శాసనములలో మామూలు ప్రకారము 100 పెద్దగొఱ్ఱెల నిచ్చినట్లు కలదు.

H శాసనములో కొంతవిశేషము కలదు. అది దేవుని కిచ్చు మరికొన్ని నూతన పవిత్రదానములను, సేవను చూపుచున్నది. దానిలోని దాత ప్రతిసంక్రాంతి రోజున దేవున కభ్యంగనము చేయించుటకు 20 కలంజుల బంగారము నిచ్చెను. ఆధనమును తీసికొన్న సంఘము క్రిందివిధమున ఖరారునామాను వ్రాసియిచ్చెను. ‘సభ (assembly)సభ్యులమైన మేము యీ20 కలంజుల బంగార

మును తీసికొని యిందుకు వడ్డీకిగాను కలంజుకు ఒకకలము ధాన్యము చొప్పున, 20 కలముల ధాన్యమును ‘పెరిలెమై’ కొలతనుకొలిచి, కాయ, పొల్లు వగైరాలు లేకుండ బాగుచేసి, సదరు కూలీ ఛార్జీలను మేమేపెట్టుకొని, దేవాలయావరణ లోనికి మేమేతీసికొనివచ్చి, కొలిచి వప్పగించ గలవారము.’

‘సభ (assembly) సభ్యులమైన మేము, దేవాలయాధికారులీధాన్యమును కోరినపుడు, వారిని గుర్తుపట్టినమీదట, అన్నమును సప్లయిచేయ గలవారము.’

‘మేమున్ను మరియొకసభ (Assembly) సభ్యులమున్ను 60 కలముల ధాన్యమును పెరిలెమై కొలతను కొలవగలవారము.’ ‘ఈ 60 కలముల ధాన్యమును తీసికొని........దేవుని స్నానముచేయించుటకుగాను సంవత్సరమునకు 20 కుండలను సప్లయి చేయగలవారము.’ 2_మరియొక 24 దీపముల దానమును రికార్డుచేయుచు

న్నది. ఈదీపములకు కావలసిన నెయ్యి '2304 చావు, వృద్ధాప్యము లేని పెద్దగొఱ్ఱెల' పాలమీద తయారైనదిగా యుండవలెను.

(1057-58 A. D.) లకు చెందిన K గుర్తుగల శాసనము రెండుదీపముల దానమును చూపుచున్నది. ఇందులోని దాత యీదీపములను వెలిగించుటకుగాను 64 చావు, వృద్ధాప్యము లేని పెద్దయావుల నిచ్చెను. వీటినుండి ఈరెండు దీపములకు రోజుకు ఒక 'ఉరి' చొప్పున నెయ్యి సప్లయి చేయవలెను.' మామూలువలె గొఱ్ఱెలను, గాక ఆవులను సప్లయిచేసిన ట్లీశాసనము తెలుపుచున్నది. ఇట్టివి బహుఅరుదు.

ఈదక్షిణహిందూదేశములోని శాసనములలో యింకను యనేకవిషయములను తెలుపునవి కలవు. అందులో మచ్చుకుగాను కొన్ని ముఖ్యమైనవి మాత్రమే మనము తీసికొనెదము.

No. 85-లో ఒకసభ యిట్టివ్రాతపూర్వకమైన ఖరారును చేయుచున్నది. 'మేము 20 కరంజుల (1600 గ్రైనులు) బంగారమును తీసికొంటిమి. మాగ్రామసభలోని మహాజనులమైన......మేము దీనివడ్డీలో నుండి 90 'కాదీ' ల ధాన్యమును ప్రతిసంవత్సరము యెట్టి యవాంతరము లేకుండ కొలిచి యివ్వగలవారము. దీనిలో మరియొక క్లాజుకూడ కలదు. ఈకంట్రాక్టును సరిగా పాటించక ఆలస్యము వగైరాలుచేసిన యెడల 'రోజుకు 'పాను' (ఒకకొలత) లో నాలుగవవంతు' జుల్మానా యివ్వగలవారము.

రెండవ పరంతకునికుమార్తె, కుందవయార్వ, కొన్ని కాసులను వుంచినట్లును, వాటిని తరువాత కొన్ని గ్రామ సంఘములకు వడ్డీకి అప్పిచ్చినట్లును నెం 6 శాసనములో పెద్ద రికార్డు కలదు. ఆవడ్డీని ప్రతిసంవత్సరము తంజావూరులోని రాజరాజేశ్వర దేవాలయ ధనాగారము

లో ధనరూపమున గాని ధాన్యరూపమున గాని చెల్లించ వలెను. కాసుకు మూడు 'కురినీల' ధాన్యము వడ్డీ యని యు లేకనూటికి $12\frac{1}{2}$ చొప్పున వడ్డీయనియు నిర్ణయము. ఆప్రికారముప్రితి నెలకు 1/8 'అక్కము' (అక్కము=1/12 కాసు) వడ్డీగా నీయవలెను. దీనిప్రికారము కాసుకు 24 కురినీలు లేక రెండు కలముల ధాన్యము వచ్చునని తెలు చున్నది. రెండుచోట్ల ఈదీపములను వెలిగించుటకు కావ లసిన మామూలు కొలత నెయ్యి కీయవలసిన గొఱ్ఱె బదులు వాటిని కొనుటకగు ఖరీదు యిచ్చివేయబడెను. ఒకగొఱ్ఱె ఖరీదు ⅓ కాసు (96 గొఱ్ఱెలనుండి ఒక ఉర క్కు నెయ్యి తయారగును. ఇది 10 దీపములకు సరిపోవు ను. వాటిఖరీదు 32 కాసులు.)

No. 9-ఇది దేవాలయ నిధులను వడ్డీకి వేసి ఆ వడ్డీతో దేవాలయ ఖర్చులను చేయు ఆచారమును సూ చించును. No. 6 లోని వడ్డీరేటు చొప్పుననే సంఘ

బ్యాంకులనుండి వడ్డీ వసూలు చేయుబడును. No. 10-19 లలో కూడ ఈవడ్డీయే కలదు. No. 24- రెండుచోట్ల ధనము డిపోజిటుచేసి నట్లున్నది. ఒకటి 'తంజావూరు లోని త్రిభువనమహాదేవి సంతలోని మహాజను లందరును' వడ్డీకిగాను ఏలకులు, చంపక మొగ్గలు సప్లయిచేయవలెను. రెండవ డిపోజిటు కొన్నిగ్రామముల సంఘములో ఖస్ఖస వేళ్ళు (వట్టివేళ్లు) సప్లయి చేయుటకు చేయబడెను. దేవుని స్నానము చేయించు నీటిని సుగంధయుక్తముగా చేయుట కీమూడు సుగంధద్రవ్యములును వినియోగింప బడును. వడ్డీమామూలు ప్రికారము.

No. 25 మరియొక దేవాలయమున కిచ్చిన పవిత్ర దానమును సూచించుచున్నది. ఒక గ్రామసంఘములో కొంత ధన మీంచబడెను. దానివడ్డీతో ఉత్సవములలో మృదంగములను వాయించవలెను. No. 26- డిపోజిటు మీాదివడ్డీ ధాన్యరూపమున యివ్వవలెను. దానిని సం

వత్సరములో నియమింపబడిన 13 రోజులకు కావలసిన ఆహారసామగ్రి కొరకు వినియోగించవలెను. మరియొక డిపోజిటు మీాద వడ్డీ రొక్కముగా తీసికొని దేవునియెదుట దీపారాధనకు హారతికర్పూరము కొరకు వినియోగించవలెను. No. 28- డిపోజిటుమీాది వడ్డీతో 24. పండుగ రోజులలో 10 మంది శివయోగుల కాహారమును పెట్టవలెను. No. 35- 'ఒక స్వేచ్ఛ ననుభవించుచున్న గ్రామములో' డిపోజిటు చేయుబడెను. దానిమీాద వడ్డీకి ధాన్యము నీయవలెను. No. 37- తంజావూరులోని నాలుగు బజారులలో డిపోజిటు చేయుబడెను. దానిమీాద వడ్డీకి ప్రతిరోజు దేవునికి కొన్నిఅరటిపళ్ళను సమర్పించవలెను, No. 1- బ్రహ్మాధిరాజు ఒక గ్రామసభలో (Assembly) 200 కలంజుల బంగారమును డిపోజిటు చేసెను. వారు దానిమీాదివడ్డీతో 12 మంది బ్రాహ్మణ విద్వాంసులకు భోజనము నీయవలెను వారికి యాహార

ములో ఒక అలాకునెయ్యి, అయిదుకూరలు, రెండు పోకచెక్కలు, తమలపాకులు, యుండవలెను. No. 5- ఉత్తరయను గ్రామసభకు 1000 కాదీల ధాన్యమీాయబడెను. దానికి సంవత్సరమునకు 500 కాదీల ధాన్యమువడ్డి. ఇక్కడ వడ్డీ డిపోజిటు కూడ వస్తురూపములో నున్నవి. No. 10- ఉక్కల గ్రామసభవారు 3000 'కులీ' ల భూమిని 5 నీటియేతాములను యొకరాజసేవకుని కమ్మివేసిరి. అతడు దీనిని గ్రామచెరువు యొక్క యుపయోగము కొరకు రెండు పడవలను యేర్పాటు చేయుటకిచ్చివేసెను. No. 14- ఒక వ్యవసాయదారుడు కొంతభూమి నిదానము చేసెను. దానిమీాది ఆదాయముతో గ్రామసభవారు నీటిని, నిప్పునెగడులను సప్లయి చేయవలెను.

బ్రాహ్మణులుపోవు మండపమువద్ద నున్న నీటితొట్టిముందర ఒకయేతామును కూడ కట్టించవలెను. నెం 28- ఒకదేవాలయ మొకగ్రామసభకు 100 కాసు

లను వడ్డీకిచ్చెను. వడ్డీక్రింద గ్రామసభవారు దేవాలయమునకు 2200 'కలీ'ల భూమి నిచ్చివేసిరి. నెం 64- ఒకగ్రామ సభవారు 240 కాసులకు కొంతభూమి నమ్మివేసిరి. అది దేవుని అభ్యంగన ఖర్చుల కిచ్చివేయబడెను. నెం 280- ఒకగ్రామసభవారికి కొంతభూదానము చేయబడెను. వారు దానికిగాను దేవాలయమునకు 500 పనసపళ్ళు, 5000 మామిడిపళ్ళు, 5000 అరటిపళ్ళు సమర్పించవలెను.

ఈప్రజాసంఘము లితరులిచ్చు ధర్మాదాయములను తీసికొని, నిర్వర్తించుటే కాక తాముకూడ యనేక దానములను ప్రజల తరఫున, ప్రజావ్యయముమీద (Public charge) చేసినట్లు యనేక నిదర్శనము లున్నవి. నెం 482-13 ను 1907 లోని 382 ను ఒకసభయొక్క దానమును చూపుచున్నవి. 1911 లోని 51, 52 ఒకసభ దేవాలయమునకు పువ్వులను సప్లయిచేయుటకు

తోటను పెంచుటకై భూదానమును చేసెను. 1914 లోని 69- మహాసభవారు చెరువును దానముచేసిరి. అందులో యర్రికలువలను పెంచి దేవాలయమునకు సప్లయిచేయవలెను 1908 లోని 195, 196 లు చోళశాసనములు. గ్రామకార్యమును నిర్వర్తించు సభవారు కొంతభూమిని దానముచేసిరి. దానిమీద వచ్చు ఆదాయముతో రాజుకు దిగ్విజయము కలుగుటకు, ఆరోగ్యము కలుగుటకు పూజలు జరుపవలెను. కుమారగుప్తుని మందసార శాసనములో కూడ యొక సంఘముచేసిన దానము కలదు.

3

ఈగ్రామసంస్థల యభివృద్ధిని గురించి సాహిత్య, శాసన సాక్ష్యములే కాక మన కింకను కొన్నిసాక్ష్యములు గలవు. ఈసంస్థలు ఉత్తర, దక్షిణ హిందూదేశములు రెండింటిలోను కొంచెమించుమించు సమానముగనే విజృంభించి ఒకదానినొకటి బలపరుచుచున్నవి. ఉత్తర

హిందూ దేశములోని యనేక శిల్పసంఘములు, వర్తక సంఘములు అనేకచోట్ల, అనేక కాలములందు సీళ్ళను, ముద్రలను కలిగియుండెను. అల్లాహాబాదు వద్దనున్న భీత యనుగ్రామములో జాన్ మార్షలు దొరవారు ఖనన పరిశోధన (Excavation) చేయుచుండగా యొకశీలు దొరికెను. దానిమీద బి. సి. మూడు, నాలుగు శతాబ్దముల లిపిలో వ్రాయబడిన 'సహిజితియనిగమస' యను మాటలుండెను. ఇది ఒక యింటిపునాదులలో దొరుకుటచే ఆయింటిని యా 'సంఘగృహ' మని యతడు పేరిడెను. 'ఈసీలు దొరికినగృహ మీసంఘము లేక నిగమము యొక్క కార్యస్థానము అని యతడు వ్రాయుచున్నాడు. మరి నాలుగు సంఘములయొక్క సీళ్లుకూడ నిగమ, నిగమస యనుమాటలతో కుశానలిపిలో లిఖింపబడినవి దొరికెను. మరియొకసీలుమీద నిగమస్య యనుమాటలు ఉత్తర గుప్త చక్రవర్తులనాటి లిపిలో లిఖింపబడెను. వైశాలిలో

చేసినపరిశోధనలలో కూడ గుప్తచక్రవర్తుల కాలమునకు చెందిన యనేకసీళ్ళు దొరికెను వాటిలో చాలభాగము శ్రేష్ఠి నిగమములకు (guild of bankers) సార్ధవాహ నిగమములకు (guild of traders) కులిక నిగమములకు (guild of merchants) సంబధించియున్నవి. ఈసీళ్ళు కొందరు వ్యక్తులపేరులనుకూడ నుదహరించు మరికొన్ని సీళ్ళతో కలసియుండెను. బహుశః అవ్యక్తులుకూడ శ్రేష్ఠులు, సార్ధవాహులు, కులికులు లేక ఆసంఘముల సభ్యులు అయియుండవచ్చును. వారి యనువాడు కులిక యనియు, ప్రథమ కులిక (వర్తక శ్రేష్ఠు) డనియుకూడ వ్యవహరించెను.' 'ఆరోజులలో ఉత్తరహిందూ దేశములోని, ఒక పెద్దపట్టణములో (బహుశః పాటలీ పుత్రములో) ఇప్పటివర్తకసంఘము Chamber of Commerce వంటిది యున్నట్లు కాన్పించుచున్న'దని బోల్చిదొరగారి యభిప్రాయము. వారి పరిశోధనలలో మూడు రక

ముల సీళ్ళు శ్రేష్ఠి కులిక నిగమ యను మాటలతోను (Corporation of bankers and merchants) 274 శ్రేష్ఠి సార్థవాహ కులిక నిగమ యనుమాటలతోను (Corporation of bankers, merchants and traders) యున్నవి కనిపించెను. వీటిమీద యుండు చిహ్న ధనపేటిక (money chest) ఈసీళ్ళతో నున్న వ్యక్తులపేర్లు (ఆసంఘములలోని సభ్యులు) అజపాల, ఆర్యనంది, భావసేన, నాగసింహ, మొదలైనవి కలవు. కులిక (వర్తకుల యొక్కయు) శ్రేష్ఠి (బేంకరులయొక్కయు) సీళ్ళు వారి వారి పేరులతో నున్న వనేకములు గలవు. 'కులిక ధనస్య' 'శ్రేష్ఠి శ్రీదాసస్య' అనున వెన్నియోదొరికెను. స్పూనరు దొరగారి పరిశోధనవలన శ్రేష్ఠినిగమస్య (బేంకరులసంఘము యొక్క) యను సీలు 16 నమోనాలది దొరికెను. ఆయనిట్లు చెప్పుచున్నాడు. (మగధ దేశములోని ద్విజలు కవులు, వర్తకులు అని మనుచెప్పెను. దీని ప్రకా

రము చూచిన వైశాలిలో బేంకింగు యెంత ప్రాబల్యముగ నుండవలెనో యంత ప్రాబల్యముగ నున్నట్లు సాక్ష్యములున్నవి'.

వీటికితోడు యీసంఘములు నాణెములనుకూడ 'జారీ'చేసెను. నాణెములను పరిశోధన చేయుటలో యిట్టి వనేక కాలములకు చెందినవి బయటపడెను. తక్షశిలలో దొరికిన రెండునాణెములమీద బొమ్మవైపున 'దుజక' 'దోజక' అనియు రెండవ ప్రక్కన 'నిగమ' అనియు యుండెను. ఇవి వాటిమీదనున్న పేరులుగల సంఘములచే కొట్టించబడినట్లు కాన్పించును. ఇవి 'వర్తక సంఘముల నాణెముల' స్వభావము కలవి. ఈ నాణెముల మీదనున్న నిగమ యను మాటపైన ఒకచుక్క ఉన్నయెడల ఒక సంఘమును తెలుపును. రెండవప్రక్కన నొకత్రాసు స్పష్టముగా కాన్పించును. ఇందులో కొన్ని వెండినాణెములు; కొన్ని ఒకటి లేక రెండు వన్నెలుగల రాగినాణెములు.

ఇవన్నియు హిందూదేశములోని ప్రమాణమునకు(stan-derd) సంబంధించి యున్నవి. ఇవన్నియు గ్రీకులు డెమిట్రియసును జయించిన కాలమునకు పూర్వపువే వాటిమీది మాటలుకొన్ని పురాతన బ్రాహ్మీలిపిలోను, కొన్ని బ్రాహ్మీ, గాంధారీ లిపులలోను యున్నవి. దీనిని బట్టి అవి క్రీస్తుపూర్వము మూడవ శతాబ్దమును దాటి యుండనట్లు తేలుచున్నది.

4

ఉత్తర, దక్షిణహిందూదేశములలో, సంఘములును, సభలును బేంకింగు పనులను సలిపినట్లును, ప్రజలాలాభములను యథేచ్ఛగా తమతమ శాశ్వత ధర్మకార్యములకు వినియోగించు కొన్నట్లును యింతకన్న వేరు నిదర్శనము లవసరములేదు. ఈ బ్యాంకులలోని సదరు డిపోజిటు లన్నియు సరియైన అగ్రిమెంటులతో షరతులన్నియు నుదహరింపబడి జరపబడినట్లుకూడ పూర్తిగా

విశదమగుచున్నది ఒకనాశిక శాసనములో యిట్లుకలదు. 'ఆచారముప్రకార మీదానవిషయమంతయు పౌనుహాలు వద్ద చదువబడి, రికార్డు ఆఫీసులో రిజిస్టరు చేయబడెను?' ఇది రెండు ఆచారములను సూచించుచున్నది. (1) ఆ దానమును తెలియజేయుట (ప్రావిత) (2) దానిని రిజిస్టరు (నిబద్ధ) చేయించుట. అప్పు డాదానపత్రములు రికార్డు గదులలో భద్రముగా దాచబడును. ఈచిన్న చిన్న వివములను గురించి ఉత్తరదేశములోకన్న దక్షిణదేశములో యెక్కువ సాక్ష్యములును మతవిషయిక దానములను గురించిన విశేషాంశములును కూడకలవు. ఇచ్చటి దానములన్నియు చాలవరకు బౌద్ధ, జైనమతములకంటె హిందూమతమునకే చెందును. ఈదానము లైహికాముష్మికములకు రెంటికిని సంబంధించియున్నవి. ఉత్తరదేశపు శాసనములలో ఒకచోట సన్యాసులకు గుడ్డలకును, చిల్లరఖర్చులకును, మందులకును, మరియొకచోట ఒక శాశ్వత

దీపమునకును దానముచేసినట్లు చూచితిమి. దక్షిణ దేశపు శాసనములలో బౌద్ధులకు బసులు బ్రాహ్మణులను పోషించుటకు చేసిన దానము లనేకములున్నవి. పవిత్ర విధులకొఱకు చేసిన దానము లనేకరకములను చూచితిమి. దీపములనిచ్చుట, దేవుని కారగింపు, అభ్యంగనము, పండుగదినములలో ఉత్సవములు చేయుట, హారతిదీపములు, ఉత్సవములలో మృదంగాదివాయిద్యములు, దేవతాస్నానమునకు సుగంధద్రవ్యములు మొదలగునవనేకములుగలవు. రెండు లౌకికదానములను గూడ మనము చూచియున్నారము. ఒకగ్రామములోని చెరువుకు పడవలనిచ్చుట, నీటిని, నిప్పునెగళ్ళను సప్లయిచేయుట, ఒక బ్రాహ్మణవీధిలోని నీటితొట్టెకు యేతాము నిచ్చుట మొదలగునవి కలవు. దాతలయొక్కయు గృహీతలయొక్కయు అవకాశములకు తగినట్లు వస్తురూపముగా దానములనిచ్చుట మనదక్షిణదేశశాసనములలో యనేక

చోట్ల కలదు. దీపముల విషయమై ఎక్కువగా గొఱ్ఱెలను, కొన్నిచోట్లమాత్రమే ఆవులను యిచ్చుట చూచినారము. భూదానములు, గ్రామదానములు, అనేకములున్నవి. వీటిమీద వడ్డీ అన్నిచోట్ల సమానముగా లేదు. కొన్నిచోట్ల 10½% కొద్దికేసులలో 50% వరకు కూడ కలదు. N. 2960 లో 25% వరకు వడ్డీకలదు. 179, 224 లలో 15% 20% వరకు కలదు. ఉత్తరమున ఇంతకంటె కొంచెము తక్కువవడ్డీ కలదు. సంఘములు, సభలు ధర్మాదాయములను తీసికొనుటయే గాకతాముకూడ దానములను చేసినట్లు చూచితిమి. వ్యక్తులదానములు సంఘ, సాముదాయిక దానములతో పోటీచేసెను.

ప్రజల సొత్తును తీసికొను బ్యాంకరులుగానుండి, అనేక విధము లైన ధర్మాదాయములకు ధర్మకర్తలుగాను, నిర్వాహకులుగాను యుండి, తమతమ విధులను, బాధ్యతలను నతి యుత్సాహముతోను, నతి విశ్వాస

నియమముగాను జరిపి, యీసంఘములును, సభలును ప్రజల ప్రబలవిశ్వాసమును చూరగొనెను. వారియాజమాన్యమున కొప్పగించబడిన ప్రజలసొత్తులో తృషితమైనను ధనాపహరణ మెన్నడును లేదు. అవి చిరంజీవిగా వర్ధిల్లుటే వాటి పటుత్వమును చాటుచున్నవి. ఎట్టి యనుమానమును లేక శాశ్వతదానముకొరకు వారికి ధనమొసంగబడెను. రాజులుకూడ తమ దానములను వారికే యిచ్చిరి. (దీనియర్థ మేమిటో యిప్పటి మనగ్రామవాసులు దైవముఖమును చూచి యోచించుకొనదరా? మనమెక్కడ! మనపూర్వులెక్కడ! అయినను మనము వారిబిడ్డల మేనట! శభాష్! ఈమాట చెప్పికొనుటకు మనకు సిగ్గేల లేదొకో!)

రాజరాజేశ్వరుడు తనుచేసిన దేవతా ధర్మకార్యముల కొరకు తంజావూరులోని నాలుగుసంతలలో డిపోజిటు చేసినట్లు మనము చూచితిమి. 1912 లోని 26-

ఒకరాజు 16 గ్రామములలో 1400 కాసులను డిపోజిటు చేసెను. ఉసవదత్తుడు తనుచెప్పిన ధర్మకార్యముల కొరకు గొప్ప బంగారు దానమునుచేసి, రెండు నేత సంఘములలో దానినుంచెను. మరియొక చిత్రమును కూడ చూచితిమి. ఈసంఘము లార్థికావసరములను బట్టి యథేచ్ఛగా యెచ్చటకు వెళ్ళినను వెళ్ళవచ్చును. ఇట్టి ప్రవాసము వారిప్రత్యేక సాముదాయిక వ్యక్తిత్వమున (Distinctive Corporate personolity) కెట్టిలోపమును కలుగజేయదు. ఇంతేకాదు! ఇది వారి యాంతరంగిక బలమును- అంతకంటె ముఖ్యమైన పరపతిని (Credit) చెడగొట్టక, స్థానికముగా వాటికుండియున్న న్యాయ్య సంబంధములను, (Legal relations) అప్పులను అట్లేయుంచును.

ఈగ్రామ బ్యాంకులు డిపోజిటులు తీసికొని వడ్డీయిచ్చుటేకాక, యవసరమయినపుడప్పును కూడ తీసి

కొన గలవు. No. 397, 279- ఈరెండుదక్షిణ దేశపు శాసనములలో నట్టియుదాహరణలు కలవు. ఒకచోట దేవాలయము అప్పిచ్చెను. రెండవది ఒకవ్యక్తి యిచ్చెను. ఈసొమ్ము, ధనమునుత్పత్తిచేయగల ప్రజాహితకార్యముల కొరకే వినియోగింపబడెను. అవి నిర్ణయించుకొన్న వడ్డీ కంటె యెక్కువ ధనమునే యొసగెను. 'బహుశః యీ డబ్బు సాగులేని భూములను బాగుచేసి సాగుచేయుట కుపయోగింపబడెను. దానిమీదవచ్చిన ఆదాయమునుండి వడ్డీ యిచ్చివేయబడెను.' అని వెంకయ్యగారి 'దక్షిణ హిందూదేశ శాసనములు' అను పుస్తకములో సూచింపబడెను. 1050 సంవత్సరపు చోళశాసనములో యొక ముఖ్యవిషయము కలదు. ఒకసభకు 100 కాసులు దానము చేయబడెను. కావేరి నదివరదల వలన భంగపడిన పంటకాలువలను బాగుచేయించుట కీధనము వినియోగింపబడెను. దీనికి వడ్డీకాసుకొక 'కాలము' ధాన్యమును

దేవాలయపనులకు (శివ ధర్మప్రబోధము కూడకలదు.) యివ్వవలెను. ఈకాలువలను బాగుచేయించుటచే నీటి పన్నుల పూర్వకముగా యాసభకు యెక్కువడబ్బు వచ్చుటచే వారావడ్డీని యిచ్చివేసి యుందురు. ఒక్కొక్కపుడు వారీధనమును ఆలసింపతగని ప్రజాహితకార్యములకు వినియోగించుటకు తగిన మూలధనముగా నుపయోగించిరి. నెం 284- ఒకసభవారు తమవద్దనున్న 100 కలంజుల బంగారముతో నమన మంటపమును (స్నానము చేయుచాలును) కట్టిరి. ఈదాన ముద్దేశింపబడిన పనిని నిర్వర్తించుటకు వారు దానికి తగినంత భూమినిచ్చివేసిరి. ఒక్కొక్కప్పుడీ ధనమును కేంద్ర ప్రభుత్వము వారిచే యామోదింపబడిన యేపార్టీయొద్దనైనను యుంచవచ్చును; చేతిపనులు చేయువారి యభివృద్ధి కొరకు (కారుక రక్షణ) ముగ్గురు అమాత్యులతో గూడిన యొక ప్రత్యేక డిపార్టుమెంటు కేంద్రప్రభుత్వమున కున్నట్లు కాటి

ల్యుని యర్థశాస్త్రములో కలదు; ఆపార్టీలు కూడ అప్పి-చ్చువారు, తమయవసరములకు తగిన 'త్రాణ' కలవారు విశ్వసనీయులు నైయుండవలెనని నిరూపింపబడెను.

ఇట్లనేకవిధములైన సంఘము లున్నట్లు మన మిదివరకే, ముఖ్యముగా ఉత్తరదేశశాసనములవలన కనుగొంటిమి. (1) సాలీలు (2) పట్టునేతనేయువారు (3) తేలీలు (4) నూనెను గానుగలో తయారుచేయువారు (తిలపిష్టక) (5) కుండలుచేయువారు (6) కంచరులు (7) మేదరులు (8) దంతపుపనివాండ్రు. (9) గొల్లలు (10) యంత్రకారులు (ఓడయాంత్రికులు) గౌతమస్మృతి యీసంఘముల నీక్రింది తరగతులుగా విభజించెను. (1) వ్యవసాయదారులు (2) గొల్లలు (3) వర్తకులు (4) బేంకర్లు (5) శిల్పులు (చేతిపని చేయువారు) ఈయున్న తరగతులును తమ చట్టములను తామే చేసికొందురు. వాటిని రాజు గౌరవించవలెను. బృహస్పతిస్మృతి దీనికి చిత్రి

కారులను, వర్తకులను, 'పాశుపత' మొదలగు మతసంఘములను జేర్చెను. దోపిడీచేయువారు కూడ యిందులో జేర్చబడిరి. వారి తగవులను వారే తమ ప్రత్యేకచట్టములప్రకారము తీర్చుకొనవలెను. వ్యాసస్మృతిలో రంగులువేయువారు కూడ కలరు.

చట్టములనుచేసికొనుట.

మన మింతవరకు యీగ్రామసంఘములయొక్కయు, సభలయొక్కయు పరిశ్రమిక, వాణిజ్యవిధులను చూచియుంటిమి. మన మిప్పుడు తమచట్టములను నిర్మించుకొనుటలో వీటికున్న స్వాతంత్ర్యమును, యవకాశములను యాలోచించవలసియున్నది. వైదిక, పౌరాణిక, పాలీ మొదలగు ప్రాచీనసాహిత్యములన్నియు నీసంఘములదివరకే యభివృద్ధిగాంచిన సంస్థలనియు, తమకేమ ప్రత్యేకస్థాపనల నవియే చేసికొనెననియు చూపించెను. పైగా నివి రాజ్యముచే (State) గుర్తింపబడి తగినంత

ప్రాముఖ్యతను, యధికారమును చెలాయించుచుండెను. ఈస్థితియే తరువాత న్యాయగ్రంథములలో కూడ చక్కగా వివరింపబడెను. ఈ న్యాయగ్రంథములు వీటియొక్క ప్రత్యేకస్వాతంత్ర్య, రాచకీయస్థితినిగూడ గ్రహించి, రాజ్యమునకును (State) వీటికినియున్న శాస్త్రీయమైన సంబంధమును పూసగుచ్చినట్లు వర్ణించెను. స్వతంత్రముగా తమ చట్టములను తామే చేసికొనగల యధికారమే రాచకీయస్వాతంత్ర్యస్థితికి ప్రమాణమైనయడల నీగ్రామసంఘము లట్టివేయని చెప్పకతప్పదు. దీనికనేక ప్రత్యక్షనిదర్శనములుకలవు. ఇవి తమ పనులను, వృత్తులను సక్రమముగా నడిపించుకొనుటకు ప్రత్యేకచట్టములను చేసికొనెను. మన న్యాయగ్రంథములన్నియు వాటికున్న యిట్టియధికారమును స్పష్టపరచి యంగీకరించుచున్నవి. క్రీస్తు పూర్వము 500 నాటిగౌతమస్మృతిలో యిట్లున్నది. 'ధర్మశాస్త్రములకు విరుద్ధముగానుండని గ్రామచట్టములు

వంశ, వర్ణచట్టములు, యధికారమును కలిగియుండును. వ్యవసాయదారులు, వర్తకులు, బ్యాంకర్లు, గొల్లలు, చేతిపనులుచేయువారు—వీరందరకును తమతమ వర్ణములకు తగినచట్టములను చేసికొను నధికారముగలదు. 'ఈసంఘములలో పాల్గొన నధికారముగలవారినుండి పరిస్థితులను గ్రహించి రాజు తన తీర్పును చెప్పవలెను.' హారదత్తపై దాని నిట్లు విశమర్చి చెప్పెను. ప్రతిసంఘములోను సభ్యులందరిచేతను యామోదింపబడి, యట్టి యధికారముతో సంఘముతరపున ప్రతినిధులుగాను, వక్తలు (Spokes men) గాను కొంతమంది యుందురు. సంఘమంతటితరపున మాట్లాడుట కర్హతగల యట్టి ప్రతినిధులచే యేది యాసంఘములో స్థాపింపబడిన చట్టమని నిరూపింపబడునో యట్టి చట్టప్రకారమే రాజు తన తీర్పును చెప్పవలెను. మనుస్మృతిలో యిట్లున్నది. 'ధర్మశాస్త్రములలో ప్రవీణుడైన రాజు తనదేశములోని జాతుల

యొక్కయు, జానపదులయొక్కయు, శిల్పసంఘములయొ
క్కయు, కులసంఘముల యొక్కయు చట్టములను కను
గొనవలయును. మరియు కుల, జానపద, జాతిసంఘముల
చట్టములకు విరుద్ధముగానుండనియెడల, పుణ్యవంతులయొ
క్కయు, ధర్మప్రియులైన ద్విజులయొక్కయు యాచార
ములను చట్టముగా రాజు స్థాపించవచ్చును.' రాజు స్థాని
కముగా సంఘములచే చేసికొనబడిన చట్టములను తిర
స్కరించి తన యిష్టమువచ్చిన చట్టములను చేయరాదు.
ఈస్థానికచట్టములుకూడ ధర్మశాస్త్రవిరుద్ధముగా నుండ
రాదు. 'రాజు తనచే జయింపబడిన దేశములోకూడ
నచ్చటి ప్రజలయొక్క యాచారము లెట్లు చెప్పబడుచున్న
వో వాటినే చట్టములుగా స్థాపించవలెను.' 'ప్రమాణాని
చకుర్వీత తేషాంధర్మాన్యథోదితాన' అని మనుస్మృతి.
ఆపస్తంబబౌద్ధాయనవసిష్ఠులుకూడయిట్లే చెప్పుచున్నారు.
మరియు కుల, జాతి, జానపదచట్టముల నన్నిటని గౌరవిం

చుచు రాజు నాలుగువర్ణములవారిని వారివారి వర్ణధర్మ
ములను నిర్వర్తించునట్లు చేయవలెను.' అని మనువచ
నము. వర్ణధర్మములనుగాని, జాతి, కుల, జానపదధర్మ
ములనుగాని తిరస్కరించినవారిని భారత మతినికృష్టుల
నుగా చూచుచున్నది. రాజుయొక్క లెక్కలను తయారు
చేయువాడు తన పుస్తకములలో దేశములోని వర్ణ, కుల,
సంఘ, జానపదముల యాచారములను, చట్టములను
వ్రాసియుంచవలెనని కౌటిల్యుని యర్థశాస్త్రములో
కలదు.

ఆచారములు లేక స్థానికచట్టములు ఋగ్వేదకాలము
నాడే గుర్తింపబడినట్లు (ఋ VIII. 30-3) సూచించుచు
న్నది. శ్రుతులయధికారముతోనే స్మృతులు దేశాచార
ములను యుక్తమైన చట్టముల కాధారముగ గైకొనెను.
బృహస్పతి 'వ్యవహారమయూఖలో' 'వ్యవహారము'ను
(Civil law) దేశాచారములను, హేతుజ్ఞానమును, నిగ

మములయొక్క (ప్రజలయొక్క) సభలనుబట్టి చేయబడు తీర్మానమని నిరూపించెను. ఈవిధమైన తీర్పును బృహస్పతి 'చరిత'యని పిలుచుచున్నాడు. ఒకజాతిచే యంగీకరింపబడిన యాచారమే దానిచట్టము లేక ధర్మముగా పరిగణింపబడును.

రాజు స్థానికసంఘముల చట్టముల నెట్లు గౌరవించవలెనో యట్లే స్థానికసంఘసభ్యులును తాముచేసికొనిన చట్టములను శిరసావహించున ట్లాతడు చూడవలెను. వాటిని తిరస్కరించువారి నతడు విధాయికముగ దండించవలెను. యాజ్ఞవల్క్యస్మృతి—(I. 361) 'కుల, జాతి, శ్రేణి, గణ, జనపదములు మొదలైన వాటియొక్క స్వధర్మములనుండి చలితులైన వారిని రాజు శిక్షించి తిరుగ వారివారి ధర్మములయందు వారిని స్థాపించవలెను.' 'రాజు నాలుగు వర్ణాశ్రమ ధర్మములను, యాయావర్ణములవారు వారివారి యాశ్రమధర్మములను, నిర్వర్తించునట్లు చూడ

వలె'నని విష్ణుస్మృతి (III. 2) నారదస్మృతి—'రాజుపాషండ, నిగమ, శ్రేణి, పూగ, వ్రాత, గణ మొదలైన సంఘములవారు తమతమ ధర్మములను దుర్గములందుగాని, జనపదములందుగాని యాచరించునట్లు చేయవలెను'. (ఇచ్చట పాషండు లనగా వేదమార్గ విరోధులు. నిగమములనగా వేదవిధులకు వ్యతిరేకముగా నడువనివారు. శ్రేణి యనగా ఒకేశిల్పము నభ్యసించు యనేకవర్ణముల సంఘము. వివిధశిల్పముల నభ్యసించు వివిధజాతుల సంఘము పూగ యనియు, వ్రాతయనగా బంధుగులు, సంబంధులు, ఒక కులమువారనియు, గణయనగా ఈసంఘములన్నియు కలసిన యొకమహాసభయనియు 'వ్యవహారమయూఖము'లో నిరూపింపబడెను) వసిష్ఠుడుకూడ నాలుగుజాతులవారిని తమతమ వర్ణాశ్రమధర్మములను నిర్వర్తించునట్లు రాజు చేయవలె'నని చెప్పుచున్నాడు.

ఈసంఘముల సభ్యులు తమతమ సంఘధర్మములను నిర్వర్తించని యెడల వారిని శిక్షించుటకు రాజు శిక్షాస్మృతులను కలిగియుండెను. మను (VIII. 221) ధర్మయుతుడైన రాజు జుల్మానాలను విధించు యీ చట్టమును జాతులలోను, గ్రామములలోను వాటితో చేసికొనిన యగ్రిమెంటులను భంగపరచినవారిపై నుపయోగించవలెనని చెప్పుచున్నాడు. బృహస్పతి 'యగ్రిమెంటు' అనగా 'ధర్మశాస్త్రములకు విరుద్ధముగా నుండక, రాజుయొక్క యభివృద్ధికి వ్యతిరేకముగ లేక, తమలో తాము ఒకగ్రామముయొక్కగాని, రాష్ట్రముయొక్కగాని ప్రజలువ్రాసికొనిన పరస్పరాంగీకార పత్రమని చెప్పుచున్నాడు; అట్టి యగ్రిమెంటు ధర్మకార్యములందును, విషమకాలములందునుకూడ గౌరవింపబడవలెను'. విషమావస్థ యనగా దొంగలవలని భయము, (ఛట) అనగా వంచకులవలని భయము. ఛట భట, చారభట యనుచోట

యుద్ధభటునివలని భయమని కొన్ని శాసనములవలన తెలియవచ్చుచున్నది. అట్టియవస్థలు తటస్థించినపుడు అగ్రిమెంటు ప్రకారము వ్యక్తిసహాయముగాక సంఘమంతటి సహాయము కావలెను. 'పాషండులయొక్కయు, వేదవిధుల ననుసరించువారియొక్కయు, తదితరులయొక్కయు సూత్రముల సముదాయమే 'సమయ' (స్థాపింపబడిన) యాచారమని నారదస్మృతిలో కలదు. ఈ యగ్రిమెంటు తాత్కాలికమైన చిన్నచిన్న కంట్రాక్టులవంటిది కాదు; ఇది సంఘమంతయు యాధారపడియున్న మూలసూత్రము లేక సంఘము నిర్మింపబడిన మూలచట్టము. అట్టిదానిని తిరస్కరించుచో కఠినదండన (ప్రవాసము) విధింపబడునని విష్ణు చెప్పుచున్నాడు. యాజ్ఞవల్క్య, నారదులు, రాజు ఈసంఘములయొక్క మూలసూత్రములను సభ్యులందరును శిరసావహించునట్లు తన విధాయుకకృత్యముగా చూడవలె' నని చెప్పుచున్నారు. ఈ మూలచట్టములకు

సభ్యులెప్పుడును కట్టుబడియుండి తిరస్కరించరాదు. ఏలయన సభ్యులందరును తా మామూలచట్టముల కంగీకరించితిమని యగ్రిమెంటును మొట్టమొదటనే పంచభూతముల సాక్ష్యముతోగాని, మధ్యస్థులవరముగా వ్రాతమూలమునగాని యగ్రిమెంటును వ్రాసియుండిరని బృహస్పతి చెప్పుచున్నాడు.

కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ—1926.

'పల్లెటూరు' గ్రంథమండలి.

రాజమండ్రి.

సంవత్సరమునకు ఆరు పుస్తకములు.

చందా 2—0—0 మాత్రము.

వెలువడిన పుస్తకములు.

1. గాంధి మహాత్ముని నీతిమంజరి.
2. రాజనీతిసారము.
3. ప్రాచీన భారత గ్రామ పరిపాలన I.

END OF
TITLE